





నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం
ఆదివారం 31, ఆగస్టు, 2025


## ఉపాధ్యాయుడికి నోటీసులు జారీ

### సూర్య కథనానికి స్పందన

ఆళ్లపల్లి సూర్య మేజర్ న్యూస్) : పాఠశాలకు ఉపాధ్యాయుడు డుమ్మా అనే సూర్య దినపత్రిక శీర్షిక కథనానికి మండల విద్యాశాఖ వాడుకరులు స్పందించారు. శనివారం ఎంఈఓ కొమరం శాంతారావు, మర్కోడు కాంప్లెక్స్ హెచ్ఎం బాబూలాల్ కిచ్చెనపల్లి ప్రాథమిక పాఠశాలకు వెళ్లి ఉపాధ్యాయుడు ఎందుకు డుమ్మా కొట్టాడు అనే అంశంపై విచారణ చేశారు. కాంప్లెక్స్ హెచ్ఎం బాబూలాల్ సోమవారం నోటీసులు జారీ చేస్తామని అధికారులు తెలిపారు.


సూర్య
30 Aug 2025 - Page 1
పాఠశాలకు ఉపాధ్యాయుడు
డుమ్మా







ఆరోగ్య సేవలు, సామాజిక కార్యక్రమాలతో సమాజానికి అండగా - మహిళా పారిశ్రామికవేత్తగా విశిష్ట గుర్తింపు

8లో





## ముప్పు తప్పదా..?

- మళ్లీ ఉప్పొంగిన గోదావరి
- 47.40 అడుగులు వద్ద ప్రవహిస్తున్న గోదావరి...
- మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసిన కలెక్టర్...
- దిగువకు సుమారు 11 లక్షల15వేల 568 క్యూ సె క్కుల వరద ప్రవాహం..

భద్రాచలం ఆర్‌సి, సూర్య (మేజర్ న్యూస్) - ఏజెన్సీ లోదట్టు ప్రాంతాల వరద బాధితుల ను మరో సారీ భయ ఆందోళనలకు గురిచేస్తుంది.అంతరాష్ట్ర ప్రధాన రహదారులపై వరద చేరడంతో గ్రామాలకు సంబంధాలు తెగిపోయాయి. జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేసిన గత నెల రోజులుగా వానలు దంచి కొట్టడంతో రాష్ట్ర వ్యాప్తంగా కురుచిన భారీ వర్షాలకు తోడు గోదావరి నది ఎగువభాగంలో కురుచిన భారీ వర్షాలతో గోదావరి నది ఉపనదులు పొంగి ప్రవహిస్తున్నాయి.

2వ పేజీలో...

## భయం గుప్పెట్లో విద్యాభ్యాసం







- శిథిలావస్థలో కొత్తలంక పల్లి ప్రాథమిక పాఠశాల
- 22 మంది విద్యార్థులకు విద్యాబోధన.

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ : పై కప్పు పెచ్చులూడుతు ఎప్పుడు కూలుతుందోన్న భయపడుతూ బిక్కు బిక్కు మంటూ విద్యను అభ్యసించేందుకు తమ పిల్లలను శిథిల అవస్థకు చేరుకున్న పాఠశాలకు పంపుతున్నారు కొత్త లంకపల్లి గ్రామ విద్యార్థుల తల్లిదండ్రులు. పెనుబల్లి మండలం కొత్తలంకపల్లి గ్రామంలో శిథిలావస్థకు చేరుకున్న ప్రభుత్వ పాఠశాలకు దాదాపు 22 మంది విద్యార్థులు బిక్కుబిక్కుమంటు చదువుకుంటున్నారు.

2వ పేజీలో...



## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను వెంటనే అప్పగించాలి

ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు

జర్నలిస్టులకు కేటాయించిన ఇళ్ల స్థలాలను పరిశీలించిన జర్నలిస్టుల బృందం

7లో



2లో

## కొత్త స్థానంలో నూతన ఉత్సాహంతో పని చేసి వంద శాతం లక్ష్యాలను సాధించాలి




# ముప్పు తప్పదా..?

మొదటి పేజీ తరువాయి

శుక్రవారం అర్ధరాత్రి 45 అడుగులకు చేరుకోవడంతో జిల్లా కలెక్టర్ మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. మళ్ళీ శనివారం ఉదయం నుండి గంటగంటకు గోదావరి ఉగ్రరూపం దాలుస్తూ మధ్యాహ్నం రెండు గంటలకు 47. 30 అడుగులకు చేరుకుంది. 11 లక్షల పదకొండు వేల ఎనిమిది వందల అరవై ఒకటి క్యూ సెక్కుల వరద నీరు దిగువకు పయనం సాగింది. గోదావరి పరవళ్ళ తొక్కడంతో వరద ముంపునకు గురయ్యే ప్రాంతాలను ఎగువ ప్రాంతాలకు తరలించాలని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తప్పనిసరి అయితే తప్ప ప్రజలు బయటకు రావద్దని, వాగులు,దాటేటప్పుడు సరైన జాగ్రత్తలు తీసుకోవాలని, అదేవిధంగా జిల్లా యంత్రంగా న్ని అప్రమత్తం చేసి ఎప్పటి కప్పుడు గోదావరి ప్రభావిత ప్రాంతాల్లో బస్తి నిర్వహించా లని, సంసిద్ధంగా ఉండాలని, ఇప్పటికే భద్రాచలం గోదావరి వద్ద గజ ఈతగాళ్లు, పోలీసులు గోదావరి వైపు ప్రజలు వెళ్లకుండా అప్రమత్తం చేశారు. ఎప్పటికప్పుడు లోతట్టు ప్రాంతాల ప్రజలకు సమాచారం అందిస్తూ అవసరమైతే పునరవాస కేంద్రాలకు తరలించడానికి అన్ని ఏర్పాట్లు సంసిద్ధంగా ఉంచాలని యంత్రాంగాన్ని కలెక్టర్ ఆదేశించారు.అయితే భద్రాచలం వద్ద గోదావరి 4 గంటలకు 47.40 అడుగులు చేరుకొనగా 11 లక్షల 15 వేల 568 క్యూసెక్కుల వరద నీటిని ది గు వకు విడుదల చేశారు.. గోదావరి ఎగువ ప్రాంతాలైన కాళేశ్వరం, కడియం, మేడిగడ్డ, లక్ష్మి బ్యారేజ్,, చర్ల తాలి పేరు, గోదారి ఉపనదులు ఇంద్రావతి, ప్రాణహిత, ఉపనదులు పొంగి గోదావరి పెద్దఎత్తున ఉదృతంగా స్థాయిలో వరద నీరు దిగువకు రావడంతో శనివారం సాయంత్ర%శీ% భద్రాచలం వద్ద ఐదు గంటలకు 47. 40 అడుగులకు చేరుకుంది. ఎగువ ప్రాంతము నుండి రానున్న వరద నీటితో గోదావరి భద్రాచలం వద్ద 50 అడుగులవరకు చేరుకునే అవకాశం ఉందని జల వనరుల శాఖ అధికారుల నుండి తెలిసిన సమాచారం. ఏది ఏమైనా వర్షం కొంత శాంతించినప్పటికీ రాష్ట్రవ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలతో గోదావరి ప్రభావిత ప్రాంతాల ప్రజలు భయముతో పిక్కుబిక్కుమంటూ జీవిస్తున్నారు.

# భయం గుప్పెట్లో విద్యాభ్యాసం





మొదటి పేజీ తరువాయి

కొన్నేళ్లుగా ఈ పాఠశాల పైకప్పు పెచ్చులు ఊడిపోయి పడిపోతున్నాయి. ఈ స్కూల్లో ఒకటి నుంచి 5వ తరగతి వరకు విద్యార్థులకు బోధిస్తున్నారు. మొత్తం 22 మంది విద్యార్థులు ఇక్కడ చదువుకుంటున్నారు. ఈ పాఠశాలలోని ఒక గది పూర్తిస్థాయిలో పెచ్చులు ఓడిపోయాయి. భయంతో ఆరుబయట వరండాలో ఉపాధ్యాయులు పాటలు పూజిస్తున్నారు. వరండాలో సైతం పైకప్పు పెచ్చులు ఊడి పడిపోతుంది. పాఠశాల దుస్థితిపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. గ్రామంలో ఒకటే పాఠశాల ఉండటం వలన విధిలేని పరిస్థితిలో విద్యార్థులను పంపాల్సి వస్తుందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏ నిమిషంలో ఏమి జరుగుతుందో అని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. ఈ పాఠశాలకు ఆనుకొని శిధిలావస్థకు చేరుకుని ఉపయోగంగా ఉన్న రేకుల షెడ్డు కూడా విద్యార్థుల పాలిట ప్రమాదకరంగా మారింది. ఈ విషయంపై ఎంఈఓ సత్యనారాయణ స్పందిస్తూ.. కొత్త లంకపల్లి ప్రాథమిక పాఠశాల నిర్మాణ దశలో ఉందని అద్దె భవనంలో నిర్వహించడానికి ప్రయత్నాలు చేసాం కానీ ప్రత్యామ్నాయం లభించలేదని తెలిపారు. పాత లంకపల్లి గ్రామంలోని పాఠశాలలకు సొంత ఖర్చులతో ఆటోలో తరలించే ప్రయత్నం చేసిన తల్లిదండ్రులు అంగీకారం తెలపలేదని సద్దేమనంత త్వరగా నూతన పాఠశాల నిర్మాణం పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు.

# యూరియాను అందించలేని ప్రభుత్వాలు జీడీపీని ఎట్లా అభివృద్ధి చేస్తాయి





## సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ డిమాండ్

**గుండాల, సూర్య (మేజర్ న్యూస్) -** రాత్రింబవళ్లు కష్టపడి రక్తం మొత్తం ధారబోసి యావత్ ప్రపంచానికి అన్నం పెట్టే రైతుకు యూరియా అందించలేని ఈ ప్రభుత్వాలు దేశ జీడీపీని ఎలా సాధిస్తాయో ప్రజలకు వెల్లడించాలని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గౌని ఐలయ్య, అవునూరి మధు పిలుపునిచ్చారు.యూరియా రైతంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంపై మండల కేంద్రంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ గుండాల మండల కార్యదర్శి కామ్రేడ్ అరెం నరేష్ అధ్యక్షతన శనివారం సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవసాయ సీజన్ మొదలైనది,కాని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏ ఒక్క రైతుకు అన్యాయం జరగదని ప్రకటించి తెలంగాణ అభివృద్ధిలో ఉందని లక్షల కోట్ల జిడిపి సాధిస్తామని చెప్పినటువంటి ఈ పాలకవర్గాలు యూరియాని అందించలేని ప్రభుత్వాలు జీడీపీ అభివృద్ధిని ఎలా సాధిస్తాయని ప్రశ్నించారు. 79 ఏళ్ల స్వతంత్ర భారతంలో అన్నపూర్ణ దేశంగా రైతే రాజుగా చెప్పుకునే దేశంలో రాష్ట్రంలో యూరియా అందించలేకపోవడం సిగ్గుచేటుగా భావించాలని వారు అన్నారు. యూరియా కొరత వలన రైతులు నిద్ర హారాలు మాని తిండి తిప్పలు బంద్ చేసి సొసైటీల దగ్గరే లైన్లో నిలబడి అక్కడే ఉంటున్నారని అర్ధరాత్రి దాకా ఉన్న ఒక బస్తా యూరియా దొరికే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సీజన్లో రైతులకు సరైన సమయంలో అందించలేని యూరియా ఇంకెప్పుడు ఈ ప్రభుత్వాలు అందిస్తాయని వారు అన్నారు.యూరియా కొరతతో ఆహార ధాన్యాలు దిగుబడి భారీగా తగ్గుతుందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బజారున పడ్డ రైతన్నకి న్యాయం చేయాలని యూరియాను సబ్సిడీల ద్వారా ప్రభుత్వ నిర్మించిన అగ్రోస్ లా ద్వారా యూరియాని అందించాలని వారు తెలిపారు. రైతులకు వేసిన పంటలకు గిట్టుబాటు ధర ఇస్తామని హామీని కల్పించాలని, వ్యవసాయం చేసే రైతులని ప్రభుత్వాలు ప్రోత్సహించాలని ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణాలు ఇవ్వాలని సబ్సిడీల ద్వారా వ్యవసాయరంగాన్ని అభివృద్ధి చేయాలని పెరిగిన ధరలకు అనుగుణంగా గిట్టుబాటు ధరలు పెంచాలని వారన్నారు.అలాగే రాష్ట్రంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేయాలని అన్నారు. గిట్టుబాటు ధర కల్పించాలని అలాగే పెన్షన్లు ఎలాంటి విధివిధానాలు లేకుండా వర్తింపజేయాలని, ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన వారందరికీ ఇవ్వాలని రేషన్ కార్డుకు ఎలాంటి ఆంక్షలు లేకుండా ఇవ్వాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం న్యూడెమోక్రసీ నిరంతరం పోరాడుతుందని న్యూడెమోక్రసీ నిర్వహించే పోరాటాల లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండి యా ట్రైబల్ ఫోరం(ఏఐటి ఎఫ్) జాతీయ కన్వీనర్ ముక్తి సత్యం, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు, ఇల్లందు డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఈ సారంగపాణి,జె సీతారామయ్య, న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు కోరం సీతారాములు, పూనెం రంగయ్య,బచ్చలి సారయ్య, పర్షిక రవి,డివిజన్ నాయకులు యాసారపు వెంకన్న, ఆటికం శేఖర్,ఈసం కృష్ణ, గడ్డం లాలయ్య,మానాల ఉపేందర్, లాలు, మల్లేష్, మల్లన్న, పెంటన్న, పూనెం నరసన్న, తాటి చంద్రమ్మ, లక్ష్మి, కల్తీ నరసింహారావు, సుందర్ రావు, పొట్టెన్న, బుచ్చన్న, చిరంజీవి, లాజర్, ఇర్ప రాజేష్, వీరన్న పాల్గొన్నారు.

# కొత్త స్థానంలో నూతన ఉత్సాహంతో పని చేసి వంద శాతం లక్ష్యాలను సాధించాలి

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ

## విజయవంతంగా జరిగిన 148 సెర్ప్ ఉద్యోగుల బదిలీ

## సెర్ప్ ఉద్యోగుల బదిలీ కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్





**ఖమ్మం, ఆగస్టు- 30 :** కొత్త స్థానంలో నూతన ఉత్సాహంతో పని చేసి వంద శాతం లక్ష్యాలను సాధించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, స్థానిక టి.టి.డి.సి. భవనంలో శనివారం జరిగిన సెర్ప్ ఉద్యోగుల బదిలీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ సెర్ప్ ముఖ్య కార్యనిర్వహణాధికారి మార్గదర్శకాలు, జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం ఖమ్మం జిల్లాలో సెర్ప్ ఉద్యోగుల బదిలీలు విజయవంతంగా పూర్తి చేసామని అన్నారు. జిల్లాలో 94 మంది యల్ 2, పది మంది యల్ 1, 44 మంది యం.యస్.సి.సి మొత్తం 148 మంది సెర్ప్ ఉద్యోగులను వారు కోరుకున్న స్థానంలో సీనియారిటీ బట్టి కౌన్సిలింగ్ ద్వారా బదిలీ చేయడం జరిగిందని అన్నారు. సెర్ప్ ఉద్యోగులు నూతన స్థానంలో ఉత్సాహంతో పనిచేసి వారికి కేటాయించిన లక్ష్యాలను వంద శాతం పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎన్. సన్యాసయ్య, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారిణి ఆర్. జయశ్రీ, డిపిఎం, ఏపీఎంలు, సెర్ఫ్ ఉద్యోగులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన ఎస్సై మందపల్లి ప్రసాద్ రావు

## సన్మానించిన ఎస్పీ రోహిత్ రాజ్







**లక్ష్మీదేవి పల్లి,సూర్య(మేజర్ న్యూస్) -** లక్ష్మీదేవి పల్లి ఎస్సైగా విధులు నిర్వహించిన మందపల్లి ప్రసాద్ రావు శనివారం పదవి విరమణ పొందారు. ఈ సందర్భంగా హేమచంద్రపురంలోని పోలీస్ హెడ్ కోటర్స్ లో జరిగిన పదవి విరమణ వేడుకల్లో ఎస్పీ రోహిత్ రాజ్ హాజరై ప్రసాద్ రావు ను శాలువాతో సన్మానించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ 1989లో పోలీస్ కానిస్టేబుల్ గా కూనవరంలో విధుల్లో చేరి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పలు పోలీస్ స్టేషన్ లో కొత్తగూడెం, పాల్వంచ, ములకలపల్లి పలు పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా ఏఎస్ఐ గా పని చేశరన్నారు. ప్రసాద్ రావు లక్ష్మీదేవిపల్లి ఎస్సైగా పదవీ విరమణ చేయటం చాలా సంతోషంగా ఉందన్నారు.

# గణేష్ నిమజ్జనంలో అపశృతి



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)-** గుండాల మండల కేంద్రంలో శనివారం గణేష్ నిమజ్జన కార్యక్రమంలో అపశృతి చోటు చేసుకొని ఒక వ్యక్తి మరణించాడు. గుండాల మండల కేంద్రానికి చెందిన బానోతు మోహన్ (35) స్థానిక గురుకుల కళాశాలలో వంట మనిషిగా విధులు నిర్వర్తిస్తున్నాడు. గురుకుల పాఠశాలలో కొలువైయున్న గణనాథుని నాలుగవ రోజు మల్లన్న వాగులో నిమజ్జనం చేసేందుకు పాఠశాల సిబ్బంది విద్యార్థులతో కలిసి వెళ్ళాడు. నిమజ్జనం అనంతరం ఆ పాఠశాల ఉపాధ్యాయునితో కలిసి వాగులోకి దిగి స్నానం చేద్దామనుకునే సమయంలో ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మరణించాడు. స్థానికులు గమనించి బయటకు తీసుకువచ్చి చూడగా అప్పటికే మృతి చెందాడు. గుండాల ఎస్సై సైదా రాహుఫ్ సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతునికి భార్య, ఒక పాప, బాబు ఉన్నారు. మృతదేహంతో ధర్నా. మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని కుటుంబీకుల డిమాండ్. గణేష్ నిమజ్జనంలో అపశృతి చేటు చేసుకుని మరణించిన మోహన్ కుటుంబాన్ని ఆదుకొని న్యాయం చేయాలని కుటుంబ సభ్యులు గురుకుల పాఠశాల, కళాశాల ప్రాంగణంలో ధర్నా చేపట్టారు.

# పేటలో చవితి శోభ





**కొలువు తీరిన మహా గణనాధుడు**

**మహాశివలింగం రూపంలో లడ్డు**

**దండాబత్తుల వారి వీధిలో ఆకర్షితుడిగా మహా గణపతి**

**మహా గణనాధుని దర్శించుకుంటున్న ప్రజానీకం**

**అశ్వారావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్) –** ఊరూ వాడా మొత్తం గణపతి మంత్రం.వాడవాడలా కొలువైన విఘ్నేశ్వర మండపాలు.ఎక్కడ చూసినా విఘ్నాలను తొలగించే వినాయకుడికి అంగరంగ వైభవంగా పూజలందుకుంటున్న వేళ.... దండా బత్తుల వారి వీధిలో మహా గణనాధుడు కొలువై చూపరులకు కన్నులపండుగగా భక్తులకు నిజాదైవ దర్శనంలా,కొలువైన విఘ్నేశ్వరుడిని చూడడానికి భక్తులు లైన్ కట్టారు.మండల యువ నాయకులు దండాబత్తుల నరేష్, డివిన్కే యూత్ ఆధ్వర్యంలో రాజనాల మణికంఠ మరియు సభ్యులు ఈ మహా గణనాధుడిని ప్రతిష్టించారు.ప్రతి సంవత్సరం ఇక్కడ నిర్వహించు నవరాత్రులు అంగరంగ వైభవంగా నిర్వహించటం వీరికే సొంతం.

### పదహారు అడుగుల విఘ్నేశ్వర మహారూప దర్శనం

దండాబత్తుల వారి వీధిలో 16అడుగుల భారీ వినాయక రూపం నిత్య పూజలు అందుకుంటూ,ప్రజా మన్ననలు పొందుతూ ఆకర్షణీయంగా నిలువటం ఒకప్రత్యేకత అని చెప్పవచ్చు. అయితే మహా అన్నదాన కార్యక్రమం జరుపటం వీరి ఉన్నత శైలి. సుమారు ఇక్కడ జరిగే అన్నదాన కార్యక్రమానికి ఏటా 4000మంది హాజరావుతరణటంలో ఎటువంటిసందేహం లేదు.ఉత్సవాలలో భాగంగానే సెప్టెంబర్ 4వ తేదీన అన్నసమారాధన కార్యక్రమం జరుగుతున్నట్లు తెలిపారు.

### ప్రజా మనసుల్లో ఊరేగింపుకు ప్రత్యేక స్థానం

భక్తిశ్రద్ధలతో,రంగుల హంగులతో,దీపపు కాంతులతో,సాంస్కృతిక కార్యక్రమాలతో 11 రోజులకు వీరు జరిపే ఊరేగింపుకు మహా గణనాథుని ఆశీర్వాదమే కాక అశ్వరావుపేట ప్రజల మన్ననలు ఆశీర్వాదాలు వేరితోనే ఉంటాయనటంలో సందేహం లేదు. ఎంత స్థాయిలో విగ్నేశ్వరుడివేడుక జరిపారో, అదే స్థాయిలో యువతి యువకులు, ప్రజానీకం, వయసుతో సంబంధం లేకుండా పెద్దలు పాల్గొని గణనాధునికి వీడ్కోలు తెలపటం వీరికే సొంతం. ఈ క్రమంలో యువ నాయకుడు దండా బత్తుల నరేష్ మాట్లాడుతూ ఈ వేడుక ఉన్నతంగా జరపటానికి సహకరించిన ప్రజానీకానికి, తమ మంచి కోరుకునే వారికి, అధికారులకు, వ్యాపార శ్రేణులకు, తనపై చూపిన ప్రేమకు ఎంతో విధేయుడనని, డీవిన్క యూత్ సభ్యులకు, ప్రజానీకానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఓటర్ల ముసాయిదాపై అన్ని పార్టీ నాయకులతో ఎంపీడీవో సమావేశం

**మండల వ్యాప్తంగా 23855 ఓటర్లు**

**పురుషులు 11, 640, మహిళలు 12,214,**

**ఓటర్ల లిస్టుపై పలు సూచనలు చేసిన ఆల్ పార్టీ నాయకులు**



**చంద్రుగొండ,సూర్య(మేజర్ న్యూస్)–** స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన ఓటర్ల ముసాయిదాపై శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో బయ్యారపు అశోక్ ఆల్ పార్టీ నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ముసాయిదా ఓటర్ లిస్ట్ పై అభ్యంతరాలు ఉంటే వెంటనే తెలియజేయాలని సూచించారు. ఈ సందర్భంగా పలు పార్టీలకు చెందిన నాయకులు మాట్లాడుతూ కొన్ని కుటుంబాల్లోని ఓట్లు వివిధ వార్డులో ఉన్నాయని వాటిని కూడా సరి చేయాలని సూచించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో బయ్యారపు అశోక్ మాట్లాడుతూ చంద్రుగొండ మండలంలోని 14 గ్రామపంచాయతీలో మొత్తం 23,855 మంది ఓటర్లు ఉన్నారన్నారు. అందులో పురుషులు 11640, మహిళలు 12214 మంది ఇతరులు ఒక్కరు ఉన్నారని తెలిపారు. 14 గ్రామ పంచాయతీల్లో 134 వార్డులకు గాను 134 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వచ్చేనెల 2వ తేదీన తుది జాబితాను విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో వివిధ పార్టీల నాయకులు సూచనలను పరిగణంలో తీసుకొని సవరణలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి మహమ్మద్ ఖాన్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస చారి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దారం గోవిందరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ధారా వెంకటేశ్వరరావు, బిజెపి మండల అధ్యక్షుడు నల్లమోతు రఘుపతిరావు, సిపిఎం మండల కార్యదర్శి పెద్దిని వేణు, గుంపెన సొసైటీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ, గుంపెన సొసైటీ మాజీ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మేడా మోహన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో అపరిశుభ్రంగా మరుగుదొడ్లు





**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని కోయగూడెం గిరిజన ఆశ్రమ పాఠశాలలో నిత్యం విద్యార్థులు వాడుకొనే మరుగుదొడ్లు అపరిశుభ్రంగా ఉన్నాయని ,పిడిఎస్ యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన పోరు యాత్ర బృందం శనివారం తెలిపారు. భద్రాచలం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి కోయగూడెం గిరిజన ఆశ్రమ పాఠశాల ను సందర్శించాలని పిడియస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ, జిల్లా నేత లు మునిగెల శివ ప్రశాంత్, బి.సాయికుమార్ లు మాట్లాడారు. జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న విద్యార్థి పోరుబాట యాత్ర బృందం శనివారం కోయగూడెం ఆశ్రమ పాఠశాలను సందర్శించినట్లు తెలిపారు. ఆశ్రమ పాఠశాలలోని మరుగుదొడ్లు, వంట పాత్రలు, మంచినీటి ట్యాంకులు, విద్యార్థులు పడుకునే డార్మెంట్లు, డైనింగ్ హాల్, పాఠశాల ఆవరణాన్ని పరిశీలించామన్నారు. వంటలు చేసేందుకు కట్టెలు ఉపయోగించి, గ్యాస్ బండలు వాడినట్లుగా బిల్లులు పెట్టుకుంటున్నారని, కాలిన కట్టెల నుండి వచ్చిన బొగ్గులను అమ్ముకుంటున్నారని,రెగ్యులర్ వర్కర్ల స్థానంలో కూలీలను ఏర్పాటు చేసుకొని, వర్కర్ల నుండి ,కూలీల నుండి కమిషన్ లు తీసుకుంటున్నట్లుగా ఆరోపించారు. దీనిపై అధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు మెనూ పాటించడంలో అవకతవకలు ఉన్నట్లుగా తెలిపారు.వంట రూమ్ లో డైనింగ్ హాల్లో శుభ్రత పాటించడం లేదని తెలిపారు. పాఠశాల భవనానికి కరెంట్ సప్లై మీటర్ల వద్ద వర్షం కురిసి, షార్ట్ సర్క్యూట్ అవుతుందని, తడవకుండా మీటర్ల వద్ద ఏమాత్రం ,జాగ్రత్త తీసుకోకుండా నిర్లక్ష్యంగా ఉంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి పోరాట యాత్ర బృందం నాయకులు రామ్ చరణ్, అబ్దుల్ గని, విష్ణువర్ధన్, జార్జ్,శ్రావణి,సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయాలి

**రేగా, వనమా పిలుపు**





**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో,సూర్య (మేజర్ న్యూస్)–** బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సెప్టెంబర్ 10,11 న రెండు రోజుల పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పర్యటించనున్నారనీ, ఈ పర్యటనను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వర రావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శనివారం జిల్లా పార్టీ కార్యాలయంలో రేగ కాంతారావు, వనమా వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో కార్యకర్తలు చేపట్టాల్సిన పనులను, అభిప్రాయాలను అడిగి తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా పలువురు కార్యకర్తలు తమ అభిప్రాయాలను నిక్కచ్చిగా తెలియజేశారు. పార్టీ కోసం కష్టపడుతున్న కార్యకర్తలను గుర్తించాలని, పార్టీ టికెట్ పై గెలిచి తన వ్యక్తిగత అవసరాల కోసం పార్టీ మారిన వారిని మళ్ళీ తీసుకోవద్దని సూచించారు. పార్టీ కోసం పని చేస్తున్న వారిని గుర్తించి వారికి భరోసా నిచ్చే విధంగా తోడ్పాటునందించాలని కోరారు. కేటిఆర్ పర్యటన వల్ల పార్టీ బలోపేతం కావడంతో పాటు కార్యకర్తల్లో ఆత్మస్థైర్యం పెరుగుతుందని అన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం అధిష్టానం సూచనలతో కమిటీ లను నియమిస్తామని, ఎవరు ఆ ధైర్య పడాల్సిన పని లేదని ప్రతీ కార్యకర్తను తాము గుర్తించుకొని అండగా ఉంటామన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతా మహాలక్ష్మి , మాజీ వార్డు కౌన్సిలర్లు, ఉద్యమకారులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# అభ్యంతరాలను తెలియజేయండి – ఎంపీడీవో



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** గ్రామపంచాయతీ ఎన్నికల దృశ్య ఫోటో ఓటర్ ముసాయిదా జాబితా, పోలింగ్ కేంద్రాలలో ఏవైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని ఎంపీడీవో కావూరి మహాలక్ష్మి సూచించారు.శనివారం ఆమె ఎంపీడీవో కార్యాలయంలో మండలంలోని వివిధ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో మొత్తం 16,932 మంది ఓటర్లలో మహిళలు 8569, పురుషులు 8363, వారికి 98 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఓటర్ల జాబితా పోలింగ్ కేంద్రాల అభ్యంతరాల గురించి వారితో చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీరాజ్ అధికారి షేక్ సబ్నా, వివిధ పార్టీ నాయకులు వనమా గాంధీ, జుబ్బూరు రమేష్, పానుగంటి రామారావు, చల్ల రాంబాబు, పెద్ద గౌండ్ల పుల్లారావు, జంగిలి వెంకటరత్నం, యాదల వెంకటేశ్వర్లు, వడ్డేపల్లి వెంకటేశ్వరరావు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# నిమజ్జనం నియమాలు పాటించాలి

**మున్సిపల్ కమిషనర్,సిఐ,ఎస్ఐ**





**అశ్వారావుపేట టౌన్ సూర్య (మేజర్ న్యూస్) –** గణేష్ మండప నిర్వాహకులకు నిమజ్జనం నియమాలు పాటించాలని అశ్వరావుపేట మున్సిపల్ కమిషనర్ బి నాగరాజు కోరారు.గణేష్ నవరాతి ఉత్సవాలలో భాగం విగహ నిమజ్జ సమయంలో ఉత్సవ కమిటీలలో పాటు భక్తులు–నిబంధనలు పాటించి అధికారులకు సహకరించాలని తెలిపారు. శనివారం పట్టణ సమీపంలోని వెంకమ్మ (పెద్ద చెరువు)చెరువు నిమజన స్థలమును సీఐ పి.నాగరాజుతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఆదివారం నుండి విగ్రహ నిమిజ్జన కార్యక్రమాలు ప్రారంభం అవుతామని 5, 6, 9, 11 వ రోజులలో నిమజజన కార్యక్రమాలు జరగనున్న క్రమంలో అందుకుగాను వెంకమ్మ చెరువు అలుగు సమీపంలో నిమజ్జన సమయంలో కావలసిన ఏర్పాట్లను సిద్ధం చేస్తున్నట్లు వివరించారు.నిమజ్జనానికి విగ్రహాలను తరలించే వాహన డ్రైవర్లు ఎటువంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్సై యయాతి రాజు, ఫైర్ ఎస్ ఐ సైదులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా బాలాజీ కళ్యాణం....



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)** – మండల కేంద్రంలోని ప్రముఖ వైష్ణవాలయం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శనివారాన్ని పురస్కరించుకొని శ్రీ బాలాజీ కల్యాణం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా స్వామివారికి సుప్రభాత సేవ, ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ పర్యవేక్షణలో ఆలయ ప్రధాన అర్చకులు ప్రతాపురం ప్రసాదాచార్యులు స్వామివారి కల్యాణాన్ని వేదమంత్రాలు, మంగళ వాయిద్యాలు నడుమ శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం స్వామి వారికి వెండి పుష్పార్చన కార్యక్రమం నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఓటర్ లిస్ట్‌లో తప్పులుంటే తెలపండి– ఎంపీడీవో



**టేకులపల్లి, సూర్య(మేజర్‌న్యూస్)**– మండల పరిధిలోని 36 గ్రామపంచాయతీలోని ఓటర్ లిస్టులలో తప్పులు ఉంటే తెలియజేయాలని, మండల పరిధిలోని రాజకీయ పార్టీల నాయకులతో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీడీవో తెలిపారు.అనంతరం రాజకీయ నాయకులతో డ్రాఫ్ట్ ఎలక్టరోల్ రోల్స్, పోలింగ్ కేంద్రాల గురించి వివరించారు. ఈ సమావేశంలో ఎంపీఓ .గాంధీ, వివిధ పార్టీల రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో 20శాతం రిజర్వేషన్ కేటాయించండి

### యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్

### డీసీసీ అధ్యక్షులు పొదెం వీరయ్యకు వినతిపత్రం అందజేత



**కొత్తగూడెం ఆర్‌సి, సూర్య(మేజర్‌న్యూస్)**– రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ నాయకులుకు 20శాతం రిజర్వేషన్ ఇవ్వాలని యువజన కాంగ్రెస్ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ కోరారు. శనివారం డీసీసీ అధ్యక్షులు పొదెం వీరయ్యకు చీకటి కార్తీక్ తన బృందంతో కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం కార్తీక్ మాట్లాడుతూ ఎన్నికలు ఏవైనా సరే పార్టీ ఇచ్చే పిలుపును అందుకుని అనేక కార్యక్రమాలు, ఆందోళనలు చేయడమే కాక ప్రతి ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల కోసం, పార్టీ మద్దతు తెలిపిన అభ్యర్థుల గెలుపు కోసం యువజన కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు చేకూర్చే విధంగా కృషి చేశారన్నారు. యూత్ కాంగ్రెస్ నాయకులకు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గతంలో సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు 20 శాతం సీట్లను యూత్ కాంగ్రెస్ శ్రేణులకు కేటాయించి యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులుగా ఎన్నికై ప్రజలకు సేవచేసి అవకాశం కల్పించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన పొదెం వీరయ్య ఈ విషయాన్ని అధిష్టానం దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు యెడారి ప్రదీప్, గుంపుల రవితేజ, సూరపురెడ్డి తరుణ్ రెడ్డి, పాల సత్యనారాయణ రెడ్డి, జిల్లా కార్యదర్శులు గులాం మతిన్, కసనబోయిన రామ్మూర్తి, మండలం అధ్యక్షులు శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలి

### ఇల్లందు జడ్జి కీర్తి చంద్రికరెడ్డి



**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)** – ఇల్లందు పట్టణ సబ్ జైల్ ను జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రికరెడ్డి శనివారం సందర్శించారు. సబ్ జైల్ పరిసరాలను, వంటశాలను పరిశీలించారు. వర్షాకాలం వ్యాధులు వ్యాప్తిచెందే అవకాశం ఉన్నందున పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఖైదీలు పరిశుభ్రత పాటించాలని సూచనలు చేశారు. అనంతరం పలురికార్డులు తనిఖీ చేశారు. ఖైదీలకు మెనూప్రకారం సదుపాయాలు అందుతున్నాయో లేవో అడిగి తెలుసుకున్నారు. జైలు జీవితం ఒకపాఠంగా చేసుకొని నేరారోపణ ఎదుర్కొంటున్న ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలని, జైలు నుండి విడుదలైన అనంతరం జైలు జీవితం మర్చిపోయి సంఘంలో మంచి వ్యక్తులుగా గుర్తింపు తెచ్చుకోవాలని కోరారు. అనంతరం ఖైదీలకు మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు బార్ అధ్యక్షులు ఉమేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కీర్తికార్తిక్, సబ్ జైల్ సూపర్డెంట్ చంద్రశేఖర్, హెడ్ వార్డెన్, బజరంగ్ రాజు, జైలు సిబ్బంది, భాస్కర్, శ్రీనివాస్, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై అసత్య ప్రచారాలు చేస్తే చూస్తూ ఊరుకోం..





- ప్రజా సమస్యలను ప్రచురిస్తే భౌతిక దాడులకు దిగుతారా?
- జర్నలిస్టుపై అసత్య ప్రచారం చేసిన వారు బహిరంగ క్షమాపణ చెప్పాలి
- కలం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బలరాం నాయక్

**చంద్రుగొండ, సూర్య(మేజర్ న్యూస్)** – జర్నలిస్టులు ఎలాంటి జీతభత్యాలు లేకుండా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరిస్తున్న జర్నలిస్టుల కృషిని అభినందించాల్సింది పోయి, విలేకరులపై వ్యక్తిగత దాడులకు పూనుకోవడం తోపాటు, అసత్య ప్రచారాలను సోషల్ మీడియాలో పెట్టి జర్నలిస్టుల వ్యక్తిగత ప్రతిష్టలకు భంగం కలిగించే విధంగా వ్యవహరించడం పట్ల చంద్రుగొండ కలం ప్రెస్ క్లబ్ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని కలం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గుగులోత్ బలరాం నాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో కలం ప్రెస్ క్లబ్ సభ్యులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అధ్యక్షులు మాట్లాడుతూ రెండు రోజుల క్రితం తిప్పనపల్లి గ్రామంలో మహిళలు ఇందిరమ్మ ఇల్లు తమకు ఇవ్వడం లేదని డబ్బులు ఇస్తేనే ఇల్లు ఇస్తారా అని బహిరంగంగా వారు మాట్లాడిన విషయాలను పత్రిక ముఖంగా మీడియా లో ప్రచురణ చేసి బాధితులకు అండగా ఉన్నందుకు అదే గ్రామంలో ఉన్న అధికార పార్టీ నాయకులు కొంతమంది కాంగ్రెస్ నాయకులు సోషల్ మీడియా వేదికగా వ్యక్తిగత దూషణకు దిగడంతో పాటు పరువుకు నష్టం కలిగించే విధంగా వ్యవహరించారన్నారు. దీని ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కూడా చెడ్డ పేరు వచ్చే విధంగా ఉందని, ఇలాంటి వారిపై వెంటనే స్థానిక ఎమ్మెల్యే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఇలాంటి నాయకుల వల్ల ఎమ్మెల్యేకు, ప్రభుత్వానికి చెడ్డపేరు రావడమే కాకుండా త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా ప్రభావం పడుతుందన్నారు. ఒక జర్నలిస్టుపై సోషల్ మీడియా వేదికగా తప్పుడు ఆరోపణలు చేయడంతో పాటు పరువుకు భంగం కలిగించినందుకు వెంటనే బహిరంగంగా క్షమాపణ చెప్పాలన్నారు. లేనిపక్షంలో ఈ ఉద్యమాన్ని అన్ని మండలాలకు వ్యాప్తి చేయడంతో పాటు, జిల్లా రాష్ట్రవ్యాప్తంగా యూనియన్ సంఘాలను ఏకంచేసి కాంగ్రెస్ నాయకులు తీరును ఎండగడతామన్నారు. జర్నలిస్టులు ఎలాంటి జీతభత్యాలు లేకుండా ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య వారధిగా ఉంటున్నారు. అలాంటి జర్నలిస్టులపై తప్పుడు ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రభుత్వ పథకాలను పుట్టినరోజు వేడుకలను కాంగ్రెస్ కార్యక్రమాలను ప్రచారం చేసినప్పుడు జబ్బాలు కొట్టుకునే నాయకులు ప్రజా సమస్యలు లేవనెత్తినప్పుడు వ్యక్తిగత దాడులకు దిగటం ఎంతవరకు సమంజసం కాదని, దీనిపై ఎమ్మెల్యే వెంటనే స్పందించి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఈ సమావేశంలో కలం ప్రెస్ క్లబ్ సభ్యులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా బాధ్యులు పాల్గొన్నారు.

## మారెళ్ళపాడు ఎత్తిపోతల పథకాన్ని త్వరగా పూర్తి చేయాలి

### ఇరిగేషన్ ఎస్ఈ కలిసిన మర్రి మల్లారెడ్డి



**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)** – సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా మారెళ్ళపాడు రిజర్వాయర్ పనులు త్వరిత గతిన పూర్తిచేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి,మొండికుంట మాజీ సర్పంచ్ మర్రి మల్లారెడ్డి శనివారం ఇరిగేషన్ ఎస్ సి వి.వి.వి నరసింహారావు ని కలిసి కోరారు.సీతారామ నీళ్లతో సస్యశ్యామలం కావటం కొరకు గత ప్రభుత్వం మారెళ్ళపాడు రిజర్వాయర్ ను మంజూరు చేసిందని,ఈ రిజర్వాయర్ ద్వారా అశ్వాపురం మండలంలో కాకతీయుల కాలం నాటి సుప్రసిద్ధ తుమ్మల చెరువు కు,చింతల చెరువుకు,ఎర్ర బొక్కల చెరువుకు నీళ్ల అందుతాయని మండల రైతుల శ్రేయస్సు దృష్ట్యా ఈ పనులను త్వరిత గతిన పూర్తిచేయాలని కోరారు. ఇందుకు ఇరిగేషన్ ఎస్ సి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ తెల్లం వెంకటేశ్వర్లు, డి ఈ రమేశ్,సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ డిఈ శ్రీనివాస్, మేఘా ఎజిఎం రాజు తదితరులు పాల్గొన్నారు.

## యూరియాఅందించడంలో ప్రభుత్వము విఫలం

### సేవలాల్ సేన జిల్లా అధ్యక్షులు సురేష్



**టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్)**– రైతులకు యూరియా అందించడంలో ప్రభుత్వం విఫలమైందని సేవలాల్ సేన జిల్లా అధ్యక్షులు ధారావతు సురేష్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారము టేకులపల్లి మండల కేంద్రంలో సేవాలాల్ సేన మండల అధ్యక్షులు బానోతు కిషన్ నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులు యూరియా ,లేక తీవ్రమైన కష్టాలు పడుతున్నారన్నారు. రైతులు యూరియా కోసం గడపగడప తిరుగుతూ, ఎరువుల దుకాణాల ముందు క్యూల్లో ,గంటలకొద్దీ వేచి ఉండే పరిస్థితి నెలకొందన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి మాత్రం ఈ సమస్యను సీరియస్‌గా తీసుకోకుండా, నిర్లక్ష్య ధోరణితో ఉన్నారన్నారు. రైతుకు న్యాయం జరగకపోతే, వ్యవసాయ మంత్రిగా ఉండటానికి ఆయనకు నైతిక అర్హత లేదన్నారు.తెలంగాణ రాష్ట్రంలో అమూల్యమైన, రైతు సమాజాన్ని కాపాడడంలో విఫలమైన, వ్యవసాయ శాఖ మంత్రి తక్షణమే రాజీనామా చేసి బాధ్యత వహించాలిని డిమాండ్ చేశారు. లేకుంటే రైతు వ్యతిరేక ప్రభుత్వంపై పోరాటం తీవ్రంగా కొనసాగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా. వెంకటేష్ నాయక్, జిల్లా అధికార ప్రతినిధి బానోతు నాగరాజు నాయక్, జిల్లా కార్యదర్శి బాదావత్ సురేష్ నాయక్, జిల్లా ప్రచార కార్యదర్శి జరపల లాలు నాయక్, లక్ష్మీపతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సన్నాహక సమావేశ సభా స్థలాన్ని పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**– సెప్టెంబర్ నెలలో 10,11 తేదీల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటన సందర్భంగా నేడు టేకులపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ఆవరణంలో జరగబోవు ఇల్లందు నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశ సభా స్థలాన్ని ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బొమ్మెర వరప్రసాద్ గౌడ్, బోడ బాలు నాయక్, బాలకృష్ణ, రాజు, మాలోత్ సురేందర్, రవి నాయక్, రామ్ కుమార్, గిన్నారపు రాజేష్, సత్తాల హరికృష్ణ, కాసాని హరిప్రసాద్ యాదవ్, కొంటూ రవికాంత్, చాంద్ పాషా, మాలోత్. నివాస్, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పాఠశాలల పరిశుభ్రత, పచ్చదనమే లక్ష్యంగా ఎస్ హెచ్ వి ఆర్

-స్వచ్ఛ ఈవమ్ హరిత్ విద్యాలయ ఆధారంగా పాఠశాలకు రేటింగ్, -ఎంఈఓ జూంకిలాల్



జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) – మండలంలోని కేజీబీవీ పాఠశాలలో శనివారం మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు స్వచ్ఛ ఈవమ్ హరిత్ విద్యాలయ రేటింగ్(ఎస్ హెచ్ వి ఆర్) కార్యక్రమంపై మండల విద్యా శాఖ అధికారి బి జూంకిలాల్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శిక్షణ కార్యక్రమంలో ఎంఈఓ మాట్లాడుతూ ఉపాధ్యాయులు తమ పాఠశాలను శుభ్రత, పర్యావరణం,పచ్చదనంగా ఉండే విధంగా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. పాఠశాలల్లో ప్లాస్టిక్ వ్యర్థాల వాడకాన్ని తగ్గించాలని, వ్యర్థాలను తడి పొడి చెత్తగా వర్గీకరించి చెత్త డబ్బాల వెయ్యాలని సూచించారు.విద్యార్థులను పరిశుభ్రత,పచ్చదనం, పర్యావరణంపై అవగాహన కల్పించి సమాజ మార్పును కలిగించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని పేర్కొన్నారు. పాఠశాలల్లో ఎస్ హెచ్ వి ఆర్ యాప్ ద్వారా ప్రధానోపాధ్యాయులు తమ పాఠశాల పరిశుభ్రత, పచ్చదనానికి సంబంధించిన 60 రకాల ప్రశ్నలకు సమాధానాలు తెలుపుతూ వాటికి సంబంధించిన నోట్ క్యాం ద్వారా ఫొటోస్ ను యాప్ లో అప్లోడ్ చేయాలని సూచించారు.తద్వారా జిల్లా,రాష్ట్ర స్థాయిలో జరిగే స్వచ్ఛత పోటీలలో జూలూరుపాడు మండలానికి చెందిన పాఠశాల రేటింగ్ లో ముందుండి అవార్డు లకు ఎంపిక కావాలని మండల విద్యా శాఖ అధికారి జూంకిలాల్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు సంజీవరావు, మీరా సాహెబ్, లక్ష్మీనరసయ్య, వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఆర్ పి దేవేందర్, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కోనేరు జయంతి వేడుకలు



కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్)– జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం క్లబ్ ఆవరణలో సత్యం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు పొన్నెకంటి సంజీవరాజు ఆధ్వర్యంలో మాజీ మంత్రి, లయన్ స్వర్గీయ కోనేరు నాగేశ్వరరావు 89వ జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కోనేరు ట్రస్ట్ చైర్మన్,కొత్తగూడెం క్లబ్ కార్యదర్శి, కోనేరు పూర్ణచంద్రరావు (పెద్దబాబు) కోనేరు ట్రస్ట్ వైస్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కోనేరు సత్యనారాయణ(చిన్ని) ముఖ్య అతిథులుగా పాల్గొని కోనేరు నాగేశ్వరరావు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కేక్ కట్ చేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కోనేరు పూర్ణచంద్రరావు మాట్లాడుతూ కొత్తగూడెం అభివృద్ధిలో కోనేరు నాగేశ్వరరావు కీలక పాత్ర పోషించారని తెలిపారు. స్వర్గీయ ఎన్టీ రామారావు ముఖ్య అనుచరుడిగా కొత్తగూడెంని అభివృద్ధి పథంలో నడిపించారని, రాజకీయంగానే కాక లయన్స్ క్లబ్ ద్వారా కూడా మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారని, వారు లేని లోటు తీర్చలేనిదని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సత్యం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు పొన్నెకంటి సంజీవరాజు, ఎస్.కె.మసూద్, అన్వర్, ప్రభాకర్, ప్రసాద్, బజాజ్ ప్రభాకర్, రిటైర్డ్ పోలీస్ అధికారి శివ, రావి రాంబాబు, యలమంచిలి శ్రీనివాస్,జర్నలిస్టు యూనియన్ నాయకులు సుధాకర్, బుగుల రవిగౌడ్, లయన్ కె నాగేశ్వరావు,ఎండి అజీమ్, గోపయ్య, అభినవ్, కంచం నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బలరాముడి జయంతి వేడుకలు

– రైతు దినోత్సవం పురస్కరించుకొని రైతులకు సన్మానం



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్..... భగవాన్ బాలరాముడు జయంతి (ఆగస్టు 29) జాతీయ రైతు దినోత్సవంగా జరుపుకుంటూ బలరామ జయంతిని, రైతు దినోత్సవాన్ని పెనుబల్లి మండలం వీఎం బంజర్ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. వీఎం బంజర్ గ్రామంలో ఎన్ఎస్పి కాలువ వద్ద రైతు సోదరులు బాలరాముడికి పూజలు నిర్వహించి రైతులను ఘనంగా సత్కరించారు.ద్వాపర యుగంలో శ్రీకృష్ణుడి సోదరుడు బాలరాముడు నాగలిని తన ఆయుధంగా మలిచి భూమిని నాగలితో చీల్చగా భూమి నుండి మొక్కలు రావడంతో వ్యవసాయం పుట్టిందని నాటి నుండి వ్యవసాయాన్ని జీవన విధానంగా మరిందని రైతుల విశ్వాసం. బలరామ జయంతిని రైతు దినోత్సవంగా జరుపుతూ వ్యవసాయాన్ని వృత్తిగా మలుచుకుని దేశానికి అన్నం పెడుతూ దేశ ధాన్యాగారంగా నింపి ప్రజల ఆకలి తీరుస్తున్న రైతులకు జాతీయ రైతు దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా వియ్యం బంజర గ్రామంలోని రైతులు భుఖ్య పుల్లయ్య, మిద్దె వెంకటేశ్వరరావు లను పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ నరేష్, గ్రామ కమిటీ అధ్యక్షులు గోగినేని రమేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మేకతొట్టి కాంతయ్య, మిట్టపల్లి కిరణ్ కుమార్, వంగ నిరంజన్ గౌడ్, ఆచంటి శ్రీనివాసరావు, వంగ వెంకటేశ్వరరావు, ముత్తూరు సత్యం, పొన్నగంటి వాణిపతిరావు, శ్రీను, వెంకటేశ్వర్రావు, రామారావు, బాజీ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసం తో పాటు శారీరక దృఢత్వానికి దోహదపడతాయి

– ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు వైరా ఎస్పై పుష్పాల రామారావు, డాక్టర్ కాపా మురళీకృష్ణ.



వైరా సూర్య ఆర్సి:– క్రీడలు మానసిక ఉల్లాసం తో పాటు శారీరక దృఢత్వానికి దోహద పడతాయని వైరా ఎస్పై పుష్పాల రామారావు ప్రముఖ వైద్యు లు కాపా మురళీకృష్ణ పేర్కొన్నారు.. జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని వైరాలోని ఇండోర్ స్టేడియంలో కోచ్ షేక్ అంజిత్ పాషా ఆధ్వర్యంలో నిర్వహించిన షటిల్ బ్యాడ్మింటన్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు శనివారం బహుమతులు ప్రధానోత్సవ కార్యక్రమం జరిగింది.. ఈ కార్యక్రమానికి వైరా ఎస్పై పుష్పాల రామారావు ప్రముఖ వైద్యులు కాపా మురళీకృష్ణ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ క్రీడలతో పాటు ప్రతి విద్యార్థి విద్యపై కూడా పట్టు సాధించాలని, అప్పుడే ఉన్నత శిఖరాల అధిరోహణకు మరింత దోహద పడేందుకు కారణం అవుతాయన్నారు.. అనంతరం క్రీడాకారులైన బాల బాలికలకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా మెడల్స్ ను అందజేశారు దాదాపు 40 మంది క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొని క్రీడా ప్రతిభను కనబరిచి బా బహుమతులను కైవసం చేసుకున్నారు.. యోచన్ శ్రియాన్ అనే ఎనిమిదేళ్ల విద్యార్థి సెటిల్ టోర్నమెంట్లో అత్యుత్తమంగా ప్రతిభ కనబరిచినట్లు కోచ్ తెలిపారు.. శనివారం నిర్వహించిన షటిల్ డబుల్స్ టోర్నమెంట్ పోటీల్లో బొర్రా రాజశేఖర్, సుందర్ రావు లు మొదటి బహుమతి సాధించారు.. ఉత్తమ క్రీడాకారులను వైరా ఎస్పై పుష్పాల రామారావు కాపా మురళీకృష్ణ అభినందించారు ఈ కార్యక్రమంలో నీ తోడు వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు నందిగామ మనోహర్, కోచ్ షేక్ అంజిత్ పాషా, కట్ల ప్రియాంత్ పాల్గొన్నారు..

# మహిళలకు ఉపాధి రైతుకు భరోసా





వైరా సూర్య ఆర్సి:– మహిళలు తమ సొంతంగా తామే సంపాదించుకొనే విధంగా వసతులు కల్పించినట్లయితే ఆర్థికంగా ఎదుగుతారని అవి వారి కుటుంబ పోషణకు మరియు కుటుంబ అవసరాలకు ఉపయోగపడతాయని పర్పుల్ డిఎన్ఏ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు చిత్తలూరు శ్రీనివాస రావు అన్నారు. స్థానికంగా జరిగిన కార్యక్రమంలో వైరా కు చెందిన ముగ్గురు మహిళలకు మూడు కుట్టుమిషన్లు వీధి వ్యాపారం చేసుకునే వైరాకు చెందిన మహిళకు తోపుడు బండి వ్యవసాయ పనులకు ఉపయోగపడే విధంగా లక్ష్మీపురం కు చెందిన బీద రైతుకు పవర్ స్ప్రేయర్ ను అందిస్తూ కష్టపడి పని చేసుకోవాలని తద్వారా మంచి భవిష్యత్తు నిర్మించుకోవచ్చు అని ఆయన అన్నారు పర్పుల్ డిఎన్ఏ ఉపాధ్యక్షులు చౌడవరపు బద్రి నారాయణ కార్యదర్శి కవిత రాణి మాట్లాడుతూ యువతకు అవకాశాలు కల్పించాలి అనే ఉద్దేశంతో ఈ సంస్థను ఏర్పాటు చేశారని విదేశాల్లో ఉన్నప్పటికిని స్వదేశంలో వారికి తన వంతు సహాయ సహకారాల అందించాలని భవిష్యత్తుకు బంగారు బాట వేయాలని గత 15 సంవత్సరాలుగా ఈ కార్యక్రమాలు చేస్తున్నారని వారు తెలిపినారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ పెనుగొండ ఉపేంద్రరావు డిఎన్ఏ సొసైటీ సభ్యులు మిట్టపల్లి భాస్కర్ బాబురావు పాల్వాయి నాగేశ్వరావు తదితరులు పాల్గొనినారు.

# సర్పంచ్ ఎన్నికల తుది ఓటర్ల జాబితాకు రంగం సిద్ధం

– ఓటర్ల జాబితా అభ్యంతరాల పై ఎంపీడీవో కార్యాలయంలో వివిధ పార్టీలతో సమావేశం



మధిర సూర్య మేజర్ న్యూస్ తెలంగాణలో గ్రామ పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లు వేగవంతం అవుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం తో పాటు అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల కోసం సిద్ధమవుతుండగా, రాష్ట్ర ఎన్నికల కమిషన్ కూడా కసరత్తు ప్రారంభించింది.ఈ క్రమంలో గ్రామ పంచాయతీ ఎన్నికల కోసం తుది ఓటర్ల జాబితాను రూపొందించేందుకు శనివారం మధిర ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సమావేశంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొని పంచాయతీ ఓటర్ల జాబితా మరియు పోలింగ్ కేంద్రాలపై వారి వారి అభిప్రాయాలను, అభ్యంతరాలను తెలియజేశారు. సెప్టెంబర్ 2న తుది ఓటర్ల జాబితా అందుబాటులోకి వార్డుల వారీగా ఫైనల్ ఓటర్ల లిస్టును సెప్టెంబర్ 2వ తేదీ నుంచి గ్రామ పంచాయతీల్లో ఉంచనున్నాట్లు ఎంపీడీవో వెంకటేశ్వర్లు తెలియజేశారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత...



ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ : ఖమ్మం రూరల్ అర్హులైన ప్రతి ఒక్కరూ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సీపీఎం ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి ఉరడీ సుదర్శన్ రెడ్డి అన్నారు.మండలంలోని ఏదులాపురం పంచాయతీ పరిధిలోని 24వ డివిజన్లోని కేవీఆర్ బృందావన్ కాలనీలో నివాసం ఉంటున్న షేక్ రెహన కు మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి సిఫారసుతో మంజూరైన 12 వేల రూపాయల చెక్కును లబ్ధిదారులాలుకు శనివారం అందజేశారు.ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు ధరావత్ శ్రీకాంత్,తోట నరేష్ రెడ్డి ,భ్రమరాంబ,కాంపాటి యశ్వంత్,కాసాని రాంబాబు,హుస్సేన్,రవీంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

## కీర్తిశేషుల కుటుంబాలకు పొంగులేటి ఆత్మీయ భరోసా

ఏదులాపురం మున్సిపాలిటీ సూర్య మేజర్ న్యూస్ :



ఆగస్టు నెలలో పలు కుటుంబాల్లో అనుకోకుండా మరణించిన వారి కుటుంబాలకు పొంగులేటి యొక్క ఆత్మీయ భరోసాను సొంత నిధుల నుండి ఆయా గ్రామాలలో ఉన్న కుటుంబాలకు కలిసివెళ్లి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుచరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు 10000/- రూపాయల ఆర్థిక సహాయంను ఆయా కుటుంబాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంపటి రవి, భూక్య సురేష్ నాయక్, ఆత్మ కమిటీ డైరెక్టర్ ఎంపీ చారి, కేశిరెడ్డి సురేష్ రెడ్డి, అజ్మీర అశోక్ నాయక్, తమ్మినేని నవీన్, అంబటి సుబ్బారావు, ఏటుకూరి సుధాకర్, కందుల వెంకటనారాయణ, సప్పిడి రాధా గారు, ఎర్ర శేఖర్ రెడ్డి గారు, బీరెల్లి అశోక్ రెడ్డి,వడ్లకొండ భుజంగరావు, పొన్నెకంటి నారాయణ బుర్ర రాధాకృష్ణ, వెంకన్న, బోయిన సాయి, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కుంకుమ పూజ మహోత్సవం

**– ఆర్య వైశ్య కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం,– ప్రత్యేక అలంకరణలతో దర్శనమిచ్చిన దేవతామూర్తులు, గణనాథుడు**

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....



వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పెనుబల్లి, వి.ఎం బంజర్ ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆర్య వైశ్య కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో శుక్రవారం మూడవరోజు వేద పండితుల వేద మంత్రాలతో కుంకుమ పూజ చేశారు. దేవత మూర్తులను, గణ నాథుడుడిని పూలతో, ప్రత్యేక అలంకరణలతో దేదీప్యమానంగా వెలుగొందుతూ భక్తులకు దర్శనమిచ్చి పూజలు అందుకున్నారు. వేద మంత్రాలు నడుమ నూట ఒక్క మంది మహిళలు పాల్గొని కుంకుమ పూజను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు, జంట గ్రామాల ఆర్యవైశ్యులు, ఇతర గ్రామాల వైశ్యులు, స్థానిక గ్రామస్తులు, భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.




**SWARNA BHARATHI INSTITUTE OF SCIENCE & TECHNOLOGY (SBIT)**
**UGC -Autonomous**
(Approved by AICTE, Affiliated to JNTUH, Accredited by NAAC with A+)
H No. 5-7-200/12, Pakabanda Street, Khammam,TS- 507002
Private Un-Aided Non-Minority Institution
A+ NAAC

**ADMISSION NOTIFICATION FOR M.TECH.(C.S.E.) UNDER CATEGORY 'B' SEATS FOR THE ACADEMIC YEAR 2025-26**

Applications are invited for the admission into I Year M.Tech. (C.S.E.) course under Management Quota (Category 'B') Seats 05 in Nos for the Academic Year 2025-26.

Application form and instructions to candidates can be downloaded from the college website www.sbit.ac.in or obtained from the college. Filled in applications shall be submitted on or before 22.09.2025 (Monday) 4 P.M. at college office. Application fee is Rs. 2,000/- (Non-refundable) should be paid offline only; Tuition Fee Rs. 57,000/-.

**Eligibility Criteria:**
The candidate should have passed B.E./B.Tech. /AMIE in CSE/ CSIT/Electronics & Computers Engg. /IT /Computer Science and Systems Engineering (or) equivalent with 50% (CGPA 5 on a scale of 10) for OC and 45% for reserved categories.
Admissions will be made strictly as per the guidelines of TGCHE, Hyderabad. For further information please contact admission section.

Date: 30-08-2025

Dr. G. Raj Kumar, M.Tech., Ph.D., Principal
Sri G. Krishna, M.Sc., M.Ed. Chairman

Mobile: 9396888826, Ph No. 8712112331, 8712712331, www.sbit.ac.in; principal@sbit.ac.in


# ఓటర్ల జాబితాలో అభ్యంతరాల వెల్లువ

**– ముసాయిదా ఓట్ల జాబితా అభ్యంతరాలపై సమావేశం.**
**– ఓటర్ల జాబితాలో అవకతవకల జరిగాయని ఆరోపణలు**

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....




గ్రామపంచాయతీ ముసాయిదా ఓటర్ల జాబితా పై జరిగిన సమావేశంలో పార్టీ ప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు అభ్యంతరాలు లేవనెత్తారు. గ్రామపంచాయతీ ముసాయిదా ఓటర్ల జాబితా పై మండల స్థాయి అన్ని పార్టీల రాజకీయ ప్రతినిధులతో పెనుబల్లి మండల అభివృద్ధి కార్యాలయంలో అభ్యంతరాలు సూచనలకు ఎంపీడీవో అన్నపూర్ణ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. చౌడారం కే దబ్బ్యా గ్రామపంచాయతీ ఓటర్ల జాబితాలో అవక తవకలు జరిగాయని సిపిఐ ఎంఎల్ నాయకులు బీరెల్లి ఆరోపించారు. ఒక చోటే ఒకచోటే వరుస క్రమంలో నివసిస్తున్న 48 ఆదివాసి ఓటర్లను రెండు వార్డులలో ఓటర్ల జాబితాను తయారు చేశారని విమర్శించారు. అదేవిధంగా పెనుబల్లి గ్రామపంచాయతీ నుండి విడిపోయి వివిఎం బంజర గ్రామ పంచాయితీ ఏర్పడి ఐదు సంవత్సరాలు దాటిన ఓటర్ల జాబితాలో ఓటర్లను వేరు చేయలేదని బిజెపి మండల అధ్యక్షుడు బొర్రా నరసింహారావు అభ్యంతరం వ్యక్తం చేశారు. పెనుబల్లి బీసీ కాలనీ ఓట్లు వియ్యం బంజర గ్రామపంచాయతీలో, వియ్యం బంజర్ ఓట్లు పెనుబల్లి గ్రామపంచాయతీ జాబితాలలో ఉన్నాయని వాటిని సవరించాలని అనేకమార్లు అధికారులకు తెలిపిన పట్టించుకోలేదని విమర్శించారు. గంగదేవిపాడు గ్రామంలో ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయని గంగాదేవి పాడు గ్రామ పెద్దలు ఆరోపించారు. వాటిని పరిశీలించి సవరించాలని వారు కోరారు. బిఆర్ఎస్ నాయకులు మందడపు అశోక్ కుమార్ ఓటర్ల జాబితా పై లేవనెత్తిన అంశాలను సరైన స్పందన లభించలేదని సమావేశము నుండి వాకౌట్ చేస్తున్నట్లు తెలిపారు. ఓటర్ల జాబితా పై అవకతవకలు జరిగాయని సమావేశంలో ఆరోపిస్తూ వాటిని వెంటనే సవరించాలని రాజకీయ పార్టీల ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో లేవనెత్తిన అంశాలు, అభ్యంతరాలను, సూచనలను ఎంపీడీవో అన్నపూర్ణ, ఎంఈఓ జోష్నా దేవి స్వీకరించి సమావేశంలో లేవనెత్తిన అంశాలు అభ్యంతరాలను పై అధికారుల సూచనల మేరకు పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, వామపక్షాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జే వి ఆర్ పదవీ విరమణ ఉద్యోగులకు ఐఎన్టీయూసీ ఘన సన్మానం.

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



స్థానిక జే.వి.ఆర్ ఓసీ లో ఏర్పాటు చేసిన పదవీ విరమణ కార్యక్రమంలో సింగరేణి సంస్థలో విధులు నిర్వహిస్తూ శనివారం రోజున పదవి విరమణ చేయుచున్న మల్లికార్జున్ రావు ఈపీ ఆపరేటర్ , జితేందర్ రెడ్డి ఈపి ఫిట్టర్ , రామకృష్ణారెడ్డి ఈపి ఫిట్టర్ ఉద్యోగులను ఐ.ఎన్.టి.యు.సి ఫిట్ సెక్రటరీ రామారావు ఆధ్వర్యంలో బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని పూలమాలలతో , శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్లికార్జునరావు , జితేందర్ రెడ్డి , రామకృష్ణారెడ్డి లు సింగరేణిలో సుమారు 37 సంవత్సరాలు రక్షణ , క్రమశిక్షణతో విధులు నిర్వహించి సంస్థ పురోభివృద్ధికి సహకరించారని వారిని అభినందించారు.సింగరేణి సంస్థలో ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పనిసరి అని యాజమాన్యం అప్పగించిన పనులను తమ శక్తి మేరకు నిజాయితీతో నిబద్ధతతో వారికి అప్పగించిన పనిని రక్షణ , క్రమశిక్షణ తో పూర్తిచేసే వారిని పదవి విరమణ పొందిన ఉద్యోగులు మల్లికార్జునరావు , జితేందర్ రెడ్డి , రామకృష్ణారెడ్డి లు అధికారుల , సూపర్వైజర్ల , తోటి ఉద్యోగుల మన్ననలు పొందారన్నారు. వారు విజయవంతంగా సర్వీస్ పూర్తి చేసిన సందర్భంగా వారి రిటైర్మెంట్ జీవితం ఆయురారోగ్యాలతో పాటు సుఖసంతోషాలతో కుటుంబ సభ్యులతో కలిసి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు కోటి , సురేష్ , ఐవి రెడ్డి సిహెచ్పి ఇన్చార్జ్ చంద్రమౌళి , నాయకులు రామచందర్ , రఫీ, గౌస్ ప్రసన్న , కిషన్ రావు , శ్రీధర్ , మురళి , రషీద్ , బాలకృష్ణ , కాజా , రవిశంకర్ , చాంద్ , మోహిన్ , తిరుమలరావు , రమేష్ , శ్రీనివాసరావు , వెంకటేశ్వర్లు , పొట్టి కిరణ్ , కేతనేని శ్రీనివాస్ , రాము , మొయినుద్దీన్ , రమేష్ , మోహన్ , కట్ట కృష్ణ , యాకూబ్ షరీఫ్ , రమేష్ , గోపి , రాజేందర్ , షర్టక్ బాబు ఇతర ముఖ్య నాయకులు , ఉద్యోగులు పాల్గొన్నారు.

## 'ఓటరు జాబితాలో డబుల్ ఓటర్లను తొలగించాలి'



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**

ఇటీవల విడుదల చేసిన స్థానిక సంస్థలకు సంబంధించి ఓటరు జాబితాలో ఉన్నటువంటి డబుల్ ఓటర్లను తొలగించాలని ఆయా రాజకీయ పార్టీల నాయకులు అన్నారు. శనివారం ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఖమ్మం రూరల్ ఎంపీడీఓ శ్రీదేవి తన కార్యాలయంలో కార్యాలయ పర్యవేక్షకురాలు పద్మావతితో కలిసి ఆయా రాజకీయ పార్టీల నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఓటరు జాబితాలో అభ్యంతరాలను తెలియజేయాలని ఎంపీడీఓ కోరారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల నాయకులు స్పందిస్తూ.. పలు గ్రామాల్లో ఒకే పేరుతో డబుల్ ఓట్లు ఉన్నందున జాబితాను సవరించాలన్నారు. అదేవిధంగా చనిపోయిన ఓటర్లను సైతం తొలగించాలన్నారు.మండలంలోని పిట్టలవారిగూడెంలో పోలింగ్ బూత్ లేకపోవడం వల్ల ఆ గ్రామ ఓటర్లు సుమారు 3 కిలోమీటర్ల పైగా వెళ్లి ఓటు వేయాల్సి ఉంటుందందున అక్కడ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై అధికారులు స్పందిస్తూ.. సెప్టెంబర్ 2వ తేదీన ఓటరు జాబితా ప్రదర్శించడం జరుగుతుందని, ఆ జాబితాలో నిబంధనలకు అనుగుణంగానే తుది జాబితా ప్రదర్శించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కళ్లెం వెంకటరెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, సిపిఎం నేత నంద్ర ప్రసాద్, టిడిపి మండలాధ్యక్షుడు కె.నాగేశ్వరరావు, సిద్దినేని కర్ణకుమార్ పాల్గొన్నారు.

## బలరాముని జయంతి ఆదర్శ రైతుకు ఘన సన్మానం

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....



బలరాముని జయంతి సందర్భంగా ఆదర్శ రైతుకు భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో ఆదర్శ రైతుకు సన్మానం చేశారు. పెనుబల్లి మండలం గంగాదేవిపాడు గ్రామానికి చెందిన రైతు జంగాల రాఘవులు సంధ్యారాణి లకు భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో బలరాముని జయంతి సందర్భంగా సన్మానం చేశారు. వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు పాటిస్తూ రైతులకు సలహాలు ఇస్తూ వారి అభివృద్ధికి పరోక్షంగా సహకరిస్తున్న రాఘవులును సన్మానించడం జరిగిందని సంఘ్ నిర్వాహకులు తెలియచేసారు. బలరాముని జయంతిని రైతు దినోత్సవంగా ప్రకటించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘ్ నిర్వాహకులు గోగినేని రమేష్, అనిల్ కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
ఆదివారం 31 ఆగష్టు 2025

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను వెంటనే అప్పగించాలి

**-ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు**
**-జర్నలిస్టులకు కేటాయించిన ఇళ్ల స్థలాలను పరిశీలించిన జర్నలిస్టుల బృందం**

**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**

ఖమ్మం జర్నలిస్టులకు కేటాయించిన 23.02 ఎకరాల ఇళ్ల స్థలాలను ప్రభుత్వం వెంటనే జర్నలిస్టులకు అప్పగించాలని, క్యాబినెట్ ఆమోదం పొంది, జీవో జారీ చేసి దాదాపు రెండు సంవత్సరాలు గడుస్తున్నా కూడా ఇంతవరకు జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించలేకపోవడం బాధాకరమని ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మం లోని ఎస్ ఆర్ గార్డెన్ సమీపంలోని ఎన్ఎస్ పి కాల్వకట్టపై జర్నలిస్టులకు 23.02 ఎకరాల స్థలాన్ని కేటాయిస్తున్నట్లు గత ప్రభుత్వం ప్రకటించింది. ఇటీవల ఆస్థలంలోని కొంత భాగంలో అధికారులు ఫెన్సింగ్ చేసి మొక్కలను నాటారు. కొందరు అక్రమార్కులు గుట్టు చప్పుడు కాకుండా విలువైన గ్రావెల్స్ ను తరలిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న జర్నలిస్టుల బృందం శనివారం జర్నలిస్టులకు కేటాయించిన స్థలాలను పరిశీలించారు. అనేక అడ్డంకులు సృష్టిస్తూ జర్నలిస్టుల స్థలాలను సైతం ఇతరులకు కట్టబెట్టే వ్యవహారాన్ని తక్షణమే విరమించుకోవాలని, కాలయాపన చేయకుండా స్థానిక సంస్థలు ఎన్నికల కంటే ముందే జర్నలిస్టులకు వెంటనే ఇళ్ల స్థలాలను అప్పగించాలని రమేష్ బాబు విజ్ఞప్తి చేశారు. ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారానికి జర్నలిస్టులు అంతా ఐక్యంగా కలిసి ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, ఉపాధ్యక్షులు ముత్యాల కోటేశ్వరరావు, సాక్షి సబ్ ఎడిటర్ అచ్చిరెడ్డి, నమస్తే తెలంగాణ సబ్ ఎడిటర్లు సముద్రాల శ్రీధర్, ఎస్ కే జానీ, సహాయ కార్యదర్శి మూల





జీవన్ రెడ్డి, జర్నలిస్టు నేతలు పి. పానకాలరావు, ఉల్లోజు రమేష్, వెంకటరెడ్డి, ఐ న్యూస్ బ్యూరో కే .నాగేశ్వరరావు, మోహన్, గోవింద్, అప్పారావు, ఎస్ డి యాదగిరి, రోజా, ప్రైమ్ 9 సాయి, పులి శ్రీను, పెంటి వెంకటేశ్వర్లు, ప్రభాకర్ రెడ్డి, నాగరాజు, శ్రీనివాస్

# వైద్యం పట్ల నిర్లక్ష్యం తగదు

**-పేదలు ఇబ్బందులు పడుతున్నారు**
**-బకాయిలు చెల్లించండి**
**-సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్**

**ఖమ్మం, సూర్య టౌన్ న్యూస్ :**

వైద్యం పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం తగదని తక్షణం ఆరోగ్యశ్రీ బకాయిలను చెల్లించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ డిమాండ్ చేశారు. ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించకపోవడంతో ప్రైవేటు ఆసుపత్రులు వైద్యం చేసేందుకు ముందుకు రావడం లేదని ఆయన తెలిపారు. శనివారం సిపిఐ జిల్లా సమితి పక్షాన ఒక ప్రకటన విడుదల చేశారు. ఆరోగ్యశ్రీ పరిధిలో ఉన్న ఆసుపత్రులకు బిల్లుల చెల్లింపులో ప్రభుత్వం నిర్లక్ష్యం వైఖరిని అవలంభిస్తుందని ఆయన తెలిపారు. -ఇటీవల



కాలంలో గుండె సంబంధిత జబ్బుల బారీన పడే వారి సంఖ్య పెరిగిందని పేదలు ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో డబ్బులు చెల్లించి వైద్యం చేయించుకునే పరిస్థితిలో లేరని సురేష్ తెలిపారు. ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సాయం పొందెందుకు పేదలు ప్రయత్నిస్తున్నారని ప్రభుత్వం నుంచి చెల్లింపులు లేకపోవడంతో ఆసుపత్రి యాజమాన్యాలు వైద్య సాయం చేసేందుకు ముందుకు రావడం లేదన్నారు. ఇదే సమయంలో సీజనల్ వ్యాధులు విజృంభించాయని ప్రజలు జ్వరాల బారీన పడుతున్నారని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆశించిన స్థాయిలో వైద్యం అందడం లేద న్నారు. మందులు కూడా అంతంత మాత్రం గానే ఉన్నాయని ప్రస్తుత సీజన్ ను దృష్టిలో ఉంచుకుని తక్షణం ఆరోగ్యశ్రీ బకాయిలను విడుదల చేయడంతో పాటు ప్రభుత్వ పరంగా అందించే వైద్యాన్ని బలోపేతం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులను సన్మానించిన పోలీస్ కమిషనర్



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు,శాలువలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ .. సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాధ్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు ఎనలేని సేవలతో పోలీస్ అధికారుల మన్ననలు పొందారని పోలీస్ కమీషనర్ కొనియాడారు. విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు.

**ఉద్యోగ విరమణ పొందిన వారు**

1) Sd. ఇబ్రహీం,SI CSB, ఖమ్మం, 2) M. వెంకన్న, SI VR ఖమ్మం.,3) ఎన్.వెంకట్ రెడ్డి, ASI ఖమ్మం(U).,4) M. సంగయ్య, ARSI (AR), 5) జి.శ్రీనివాసరావు,ARSI, (AR)., 6) V. మాధవ రెడ్డి,HC అర్బన్ P.S ఈ కార్యక్రమంలో ఎస్బి ఏసీపీ మహేష్, AR ACP సుశీల్ సింగ్, RI కామరాజు, సురేష్, పోలీస్ అసోసియేషన్ ఇంచార్జి అధ్యక్షుడు వేంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం చెల్లించాలి

## తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్

**సూర్య మేజర్ న్యూస్ వైరా :-**

దెబ్బతిన్న పంటలను పరిశీలించిన రైతు సంఘం బృందం -గత నాలుగు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న అన్ని రకాల పంటలకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలి అని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ డిమాండ్ చేశారు. శనివారం కొనిజర్ల మండలం చిన్న మునగాల గ్రామంలో రైతులతో కలిసి భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలను రైతు సంఘం బృందం పరిశీలించింది ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ భారీ వర్షాల ప్రభావం పెసర పంటను పూర్తిగా దెబ్బతీసింది అన్నారు. ఎకరాకు 4 నుంచి 5 కింటాలు దిగుబడి వచ్చే పెసర ఎందుకు పనికిరాని విధంగా పంట పొలంలోనే మొలకలు ఎత్తి బూజు పట్టి పోయిందని అన్నారు పత్తి వరి ఇతర పంటలు ముంపుకు గురి అయ్యాయని కొన్ని ప్రాంతాల్లో ఇసుక మేటలు పడటంతో రైతులకు భారీ నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు వర్షాల కారణంగా దెబ్బతిన్న అన్ని పంటలకు నష్టపరిహారం అందించాలని పోతినేని సుదర్శన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కౌలు రైతులు ఎకరాకి 20 నుంచి 30 వేలు ముందస్తు చెల్లింపులు చేసి పంటలు సాగు చేస్తే భారీ వర్షాలు మూలంగా దెబ్బతిని దిక్కుతోచని పరిస్థితుల్లో కౌలు రైతులు ఉన్నారని ప్రభుత్వం వెంటనే కౌలు రైతులకు ఎకరాకు 30 వేల రూపాయలు పరిహారం అందించాలని పంట నష్టం పై సమగ్ర సర్వే చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం కు అవసరమైన యూరియా సకాలంలో సరఫరా చేయుటంలో కేంద్ర ప్రభుత్వం వివక్షత చూపుతుంది అని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విమర్శ ప్రతి విమర్శలు చేసుకోవటంతో సమస్య పక్కదారి పడుతుందని రాష్ట్ర అవసరాలకు తగిన విధంగా యూరియా సరఫరా చేసే బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని అందుకు తెలంగాణ నుంచి ఉన్న కేంద్ర మంత్రులు కూడా బాధ్యత వహించాలని అన్నారు. జిల్లాలో యూరియా కొరత లేకుండా తగిన చర్యలు తీసుకుని సకాలంలో రైతులకు యూరియా అందించాలని కోరారు.

**పరిహారం అందించే బాధ్యత ముగ్గురు మంత్రులు పై ఉంది**



**రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**

ఖమ్మం జిల్లాలో వర్షాలకు పంటలు దెబ్బతిన్న రైతులకు పరిహారం అందించే బాధ్యత ముగ్గురు మంత్రులపై ఉందని తెలంగాణ రైతు సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. ఆగస్టు 15 నుంచి కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పంటలపై వ్యవసాయ అధికారులకు రెవెన్యూ అధికారులకు సమాచారం ఇస్తే ఖమ్మం జిల్లాలో తగిన స్పందన లేదని పంట నమోదుపై రాష్ట్ర ప్రభుత్వం నుంచి సమాచారం లేదని దాటవేత వైఖరి అధికారుల అనుసరిస్తున్నారు అని అన్నారు. ఆగస్టు 15 నుంచి

రెండు వారాల్లో రెండు తపాలుగా వచ్చిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలకు పరిహారం అందించే బాధ్యత ఖమ్మం జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులు వహించాలని రైతులకు పరిహారం అందించకుండా ఉంటే రైతుల నుంచి ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు తాళ్ళపల్లి కృష్ణ, రైతు సంఘం జిల్లా నాయకులు చెరకు మల్లి కుటుంబరావు, రైతు సంఘం నాయకులు చింత నిప్పు నరసింహారావు, చెరకు మల్లి పురుషోత్తం, కరుణాకర్, పులి నరసింహారావు, ఐనాల రాజేష్, దమ్మలపాటి మురళి, ఐనాల నాగయ్య , చింత నిప్పు నరసింహారావు,నరసింహారావు కొప్పుల ప్రసాద్, కొప్పుల నరసింహారావు, కొప్పుల మధు, ఇల్లందుల శ్రీను, ఇలారపు శేషయ్య ,సత్తి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# మామిల్లగూడెం శ్రీ చైతన్య పాఠశాలల్లో "న్యూట్రిషన్ డే విత్ గ్రాండ్ పేరెంట్స్" కార్యక్రమం



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

శ్రీ చైతన్య స్కూల్, మామిల్లగూడెం బ్రాంచ్ లో "న్యూట్రిషన్ డే విత్ గ్రాండ్‌పేరెంట్స్"ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రాండ్ పేరెంట్స్, మంచి ఆహారపు అలవాట్ల గురించి మరియు జంక్ ఫుడ్ తీసుకోవడం వల్ల జరిగే నష్టాల గురించి పిల్లలతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో గ్రాండ్ పేరెంట్స్ తో వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించారు, గ్రాండ్ పేరెంట్స్ ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు. చిన్నారులు తమ ప్రేమను, గౌరవాన్ని ప్రత్యేక ప్రదర్శనల ద్వారా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం చేతన్,ప్రిన్సిపల్ నీరజ, ప్రీ ప్రైమరీ కోఆర్డినేటర్ గౌతమి, ప్రీ ప్రైమరీ ఇన్చార్జ్ గీత, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సేవా మార్గంలో ఆదర్శంగా నిలుస్తున్న మేడెంపూడి రమాజ్యోతి

**-ఆరోగ్య సేవలు, సామాజిక కార్యక్రమాలతో సమాజానికి అండగా - మహిళా పారిశ్రామికవేత్తగా విశిష్ట గుర్తింపు**



**ఖమ్మం, వైద్య విభాగం ఆగస్టు 31 (సూర్య):** సమాజానికి అండగా నిలుస్తూ, ప్రజా సేవను జీవిత ధ్యేయంగా మార్చు కున్న బిలీఫ్ హాస్పిటల్ అధినేత మేడెంపూడి రామాజ్యోతి తన సేవా కార్యక్రమాలతో ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలుస్తున్నారు. వ్యాపార రంగంలోనే కాకుండా, సేవా కార్యక్రమాల్లోనూ సమాన ఉత్సాహం కనబ రుస్తూ ఆమె సమాజానికి అందిస్తున్న సహాయం విశేషంగా మారింది.



**లీప్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా వైద్య సేవలు**

ఆర్థిక స్థోమతలేని పేద ప్రజలకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో రమాజ్యోతి లీప్ చారిటబుల్ ట్రస్ట్‌ను ప్రారంభించారు. ఈ ట్రస్ట్ ఆధ్వర్యంలో బిలీఫ్ హాస్పిటల్‌లో పేదవారికి తక్కువ ఖర్చుతో వైద్యం అందించబడుతూ అనేక కుటుంబాలు లాభపడు తున్నాయి. అంతేకాకుండా నిరుపేద విద్యార్థులకు ఉన్నత చదువులకు కూడా ఆర్థిక సహాయ సహకారాలు అందించడం జరుగుతుంది

**తలసీమియా బాధితులకు రక్తదానం శిబిరాలు**

తలసీమియా బాధితులు ఎదుర్కొనే కష్టాలను అర్థం చేసుకొని,



రమాజ్యోతి తరచుగా మెగా బ్లడ్ డొనేషన్ క్యాంపులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో వందలాది మంది రోగులకు ఉచిత రక్తదానం జరగడం ద్వారా ఎన్నో కుటుంబాలు ఊపిరి పీల్చుకున్నాయి.

**విపత్కర సమయంలో అండగా**

ప్రకృతి విపత్తులు, వరదలు, సీజనల్ వ్యాధులు వచ్చినప్పుడు పేద ప్రజలకు ఆర్థిక సహాయం, బియ్యం, నిత్యావసర వస్తువులను అందిస్తూ రమాజ్యోతి నిజమైన ఆపద్బాంధవిగా నిలుస్తున్నారు. గత సంవత్సరం మున్నేరు వాగు ఉద్ధృతంగా ప్రవహించినప్పుడు అనేక కుటుంబాలకు సహాయ హస్తం చాపడం సమాజంలో విశేష ప్రశంసలు అందుకుంది.

**ఉచిత మెడికల్ మెగా క్యాంపులు**

డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి సీజనల్ వ్యాధుల సమయంలో పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించేందుకు, అనేక గ్రామాల్లో మెగా హెల్త్ క్యాంపులు నిర్వహించారు. ఈ క్యాంపుల్లో బిపి, షుగర్ టెస్టులు, వైద్య సలహాలు, అలాగే నాణ్యమైన మందులు పూర్తిగా ఉచితంగా అందించారు.










**అనాధాశ్రమాలు, వృద్ధాశ్రమాలకు అండగా**

వైద్య సేవలతో పాటు, రమాజ్యోతి అనేక అనాధాశ్రమాలు, వృద్ధాశ్రమాలకు ఆర్థిక సహాయం అందిస్తూ, వారికి కావలసిన అవసరాలను తీర్చడం ద్వారా సమాజంలో ఒక ప్రత్యేక గుర్తింపును సంపాదించారు.

**మహిళలకు ఆదర్శంగా**



వ్యాపారరంగంలోనే కాకుండా సేవా కార్యక్రమాల్లోనూ ముందుండే రమా జ్యోతి , ఉత్తమ మహిళా పారిశ్రామికవేత్త అవార్డు అందుకోవడం ద్వారా మహిళలకు ఒక ప్రేరణగా నిలిచారు. ఆమె వేసే ప్రతి అడుగు యువతకు ఆదర్శప్రాయమవుతూ, మహిళలు ఏ రంగంలోనూ వెనుకబడి లేరని నిరూపిస్తున్నారు.

**జన్మదిన శుభాకాంక్షలు**

సేవా మార్గంలో అచంచలమైన కృషి కొనసాగి స్తున్న మేడెంపూడి రామాజ్యోతి కి నేడు జన్మదినం సందర్భంగా,"ప్రజల మన్ననలు, సమాజం ఆశీర్వాదాలు ఇవే ఆమెకు నిజమైన బహు మతులు. అలాంటి



సేవామూర్తికి ఈ రోజు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, మరింత సేవలు చేయాలని అందరూ కోరుకుంటున్నారు.

" ఖమ్మం ప్రజలతో పాటు వైద్య వర్గం, పారిశ్రామిక వేత్తలు, సేవాభావి సంస్థలు మరియు అభిమానులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

# స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ జెండా ఎగరవేస్తాం

**-అశ్వరావుపేట ను అభివృద్ధి చేసింది బిఆర్ఎస్,-బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు**



**అశ్వారావుపేట ఆర్ సి, సూర్య(మేజర్ న్యూస్)-** రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు గెలిచి తమ పార్టీ జెండాను ఎగర వేస్తామని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పేర్కొన్నారు. శనివారం పట్టణ పరిధిలోని సత్యసాయి కళ్యాణమండపంలో బిఆర్ఎస్ పార్టీ నియోజకర్గ స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో రేగా కాంతారావు పాల్గొని మాట్లాడారు. ప్రజాపాలన అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేకత వల్ల స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టకుండా ఇప్పుడు పెట్టుటకు రెడీ అయిందని విమర్శించారు.ఇందిరమ్మ ఇండ్లను కాంగ్రెస్ కార్యకర్తలకు ఇచ్చారని ఆరోపించారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో అన్ని సంక్షేమ పథకాలు పార్టీలు అతీతంగా ఇచ్చామని అన్నారు. గతంలో పీవీ నరసింహ రావు ప్రభుత్వం హయాంలో రాష్ట్రంలో మూడు గురుకులాలు వచ్చాయని, టిఆర్ఎస్ ప్రభుత్వం జిల్లాకు ఒక గురుకులాలు వచ్చాయని, టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ వచ్చాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలైన కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం, ఆడపడుచులకు రూ 25 వేలు, ఇవ్వకుండా హామీలను గాలికి వదిలేసారన్నారు. గ్రామాలలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మోసపూరిత హామీలకు ఆశపడి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓటు వేశామని ప్రజలు బాధపడుతున్నారు అని అన్నారు. గర్భిణీ స్త్రీలకు పోషకాహార ఆహారాన్ని, కేసీఆర్ కిట్లను అందించామని అన్నారు.వరదల సమయంలో ప్రజలకు ఎక్కడ ఇబ్బంది పడకుండా వరదలలో చిక్కుకున్న వ్యక్తులను కాపాడిన ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వనిదేనన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత హామీలను ప్రజలలోకి తీసుకువెళ్లి దానికి స్థానిక సంస్థల ఎన్నికలలో అత్యధిక స్థానాలు టిఆర్ఎస్ ప్రభుత్వం గెలిచి కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలన్నారు. స్థానిక సంస్థలలో సర్పంచులను, ఎంపీటీసీలను, జడ్పిటిసిలను గెలిపించు కోవాలన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 90% సీట్లు టిఆర్ఎస్ కు వస్తాయని దిమ్మా వ్యక్తం చేశారు. జడ్పిటిసి కి పోటీ చేసే అభ్యర్థులు తమ బయోడేటా ఫామ్ ని జిల్లా కార్యాలయంలోనూ నియోజకవర్గం ఇన్చార్జికి తమ అప్లికేషన్ ఇవ్వాలని అన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు మాట్లాడుతూ సెప్టెంబర్ 10,11 వ తేదీన టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మణుగూరు, భద్రాచలం కొత్తగూడెం పర్యటనలో భాగంగా నియోజకవర్గాల ఇన్చార్జిలకు సమావేశాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మోసపూరిత





హామీలకు ప్రజలు త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికల్లో బుద్ధి చెబుతారన్నారు. నియోజకవర్గంలో అన్ని మండలాలకు బూత్ కమిటీలను ఏర్పాటు చేస్తామని తెలిపారు.టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోని అశ్వరావుపేటలో వంద పడకల ప్రభుత్వ హాస్పటల్ అన్ని మండలాలకు సెంట్రల్ లైటింగ్, తీసుకొచ్చామని, పోడు భూములకి పార్టీలకు అతీతంగా పట్టాలు ఇచ్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కి దక్కుతుందన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో హాస్టల్ లో పిల్లలకు మంచి పోషకాహారం పెట్టామని ఇప్పుడు ఈ ప్రభుత్వంలో పురుగులు పట్టిన అన్నం కుళ్ళిపోయిన కూరగాయలతో భోజనం పెడుతున్నారని ఆరోపించారు. నియోజకవర్గంలో నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసే సర్పంచ్ లను, ఎంపీటీసీలను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి మండలంలో మండల స్థాయి మీటింగ్ ఏర్పాటు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# బిజెపి నాయకులు ముందస్తు అక్రమ అరెస్ట్

**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** బీజేపీ నాయకుల ముందస్తు అరెస్టులను ఖండిస్తున్నామని బిజెపి పార్టీ మండల అధ్యక్షులు తాటికొండ శ్రీనివాసచారి అన్నారు. బీహార్ రాష్ట్రంలో జరగబోయే ఎలక్షన్లలో బీహార్ ఓటర్ల జాబితాపై రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ఓటరు జాబితాలో అక్రమాలు జరిగాయని ఆరోపణలు చేశారన్నారు. రాహుల్ గాంధీ,ప్రియాంక గాంధీ ఓట్ల ద్వారా గెలవలేదా అని బీజేపీ ఆరోపించిందన్నారు. దీనిపై కాంగ్రెస్ నాయకులు ప్రధానమంత్రి మోడీ అమ్మని విమర్శిస్తూ నోటికి వచ్చిన విధంగా పచ్చి బూతులు తిడుతూ మాట్లాడటం జరిగిందన్నారు. దీనిపై బీజేపీ నాయకుల స్పందించి ఆళ్లపల్లి లోరాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం చేయాలి అని ప్రయత్నిస్తుండగా పోలీసులు రంగ ప్రవేశం చేసి బిజెపి నాయకుల్ని ముందస్తు అరెస్ట్ చేయడం జరిగింది ,ముందస్తు అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు చిరునోముల వజ్రం, గిరిజన మోర్చా అధ్యక్షులు పూనెం వెంకటేశ్వర్లు, కార్యదర్శి పూనెం రాంబాబు, గొగ్గెల రాంబాబు, కొమరం శేఖర్, గొగ్గెల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఓటర్ల జాబితాపై అభ్యంతరం తెలియజేసిన సిపిఎం

## గ్రామపంచాయతీ ఈవోకు రిప్రజెంటేషన్ అందజేత..



**భద్రాచలం ఆర్సి, సూర్య (మేజర్ న్యూస్) –** భద్రాచలం గ్రామపంచాయతీ ఓటర్ల జాబితా పై సిపిఎం అభ్యంతరం తెలియజేస్తూ గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేశారు. శనివారం గ్రామపంచాయతీ కార్యాలయంలో రాజకీయ పార్టీలతో ఏర్పాటు చేసిన సమావేశంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బాల నర్సారెడ్డి, పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, ఓటర్ల జాబితాలో అభ్యంతరాలు ఉన్నాయని ఎంపీడీవో బుగ్గ నారాయణ, గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాసు దృష్టికి తీసుకువచ్చారు. బాల నర్సారెడ్డి గడ్డం స్వామి మాట్లాడారు. 20వ వార్డు ఓటర్ల జాబితాలో చేర్చబడిన ఓటర్లతో పాటు గ్రామపంచాయతీ పరిధిలో కొత్తగా చేరిన ఓట్లు అన్నింటిని 20వ వార్డులో చేర్చడం పట్ల వారు అభ్యంతరం వ్యక్తం చేశారు.దీనితో తీవ్ర గందరగోళం నెలకొనే అవకాశం ఉందని ఏ వార్డులో చేరిన కొత్త ఓట్లను అవార్డులోనే పొందుపరచాలని ఎంపీఓ నారాయణ, పంచాయతీ ఈవోకు విజ్ఞప్తి చేశారు.వ్రాతపూర్వకంగా అభ్యంతరాన్ని పరిగణలోకి తీసుకొని ఓటర్ల జాబితాలో సరిచేయాలని వారు కోరారు. ఇసపద్యంలో గ్రామపంచాయతీ ఈవోకు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు డి, సీతాలక్ష్మి, పట్టణకమిటీ సభ్యులు నాదెళ్ల లీలావతి,ఎం నాగరాజు, డి,కనక శ్రీ, జోన్ కన్వీనర్ డి రామకృష్ణ తదితరులు ఉన్నారు.

# ఓటరు ముసాయిదాపై రాజకీయ పార్టీ నాయకులతో ఎంపీడీవో సమావేశం

**అశ్వాపురం, సూర్య (మేజర్న్యూస్)–** స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై, ఓటర్ జాబితా పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం ఎంపీడీవో గద్దల రవీంద్ర ప్రసాద్ ఏర్పాటు చేసారు.శనివారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అన్ని పార్టీల నాయకులతో ఓటర్ లిస్టు ముసాయిదా జాబితా పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన గ్రామపంచాయతీ ఓటర్ల జాబితా వార్డుల వారీగా ఓటర్ జాబితా సిద్ధం చేసి గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉంచినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీవో ముత్యాలరావు, సూపరిండెంట్ పిచ్చేశ్వరరావు, మండలంలో ఉన్న వివిధ పార్టీల కు చెందిన నాయకులు పాల్గొన్నారు.





# మణుగూరు మండలంలో పాఠశాల మౌలిక సదుపాయాల తనిఖీ చేసిన ఎంపీడీవో





**మణుగూరు,సూర్య (మేజర్ న్యూస్)–** మణుగూరు ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు పారిశుధ్యం పనులపై ఎంపీడీవో టి.శ్రీనివాసరావు తమ సిబ్బందితో తనిఖీ చేశారు. అనంతరం విద్యుత్, తాగునీరు, బాలుర, బాలికల టాయిలెట్లపై భౌతిక తనిఖీ నిర్వహించారు. యు డి ఐ ఎస్ సి ప్లస్ పోర్టల్లో సరిగా నమోదు చేయని వివరాలను సరిచూడడం ఈ తనిఖీ ముఖ్య ఉద్దేశ్యమని తెలియజేశారు. ఈ తనిఖీలో మొత్తం 12 పాఠశాలల్లో మౌలిక సదుపాయాల లోపాలు ఉన్నట్లు గుర్తించారు. 8 పాఠశాలల్లో బాలుర మరుగుదొడ్లు లేవని, ఒక పాఠశాలలో బాలుర మరుగుదొడ్డి, మరొక పాఠశాలలో బాలికల మరుగుదొడ్డి అందుబాటులో ఉన్నప్పటికీ, అవి పనిచేయడం లేదన్నారు. పాఠశాలల్లో విద్యుత్ సౌకర్యం లేదని గుర్తించారు. మణుగూరు మండలంలోని అన్ని పాఠశాలల్లో తాగునీటి సౌకర్యం అందుబాటులో ఉందన్నారు.ఈ తనిఖీ నివేదిక సిద్ధం చేయబడిందిపాఠశాలల్లో మెరుగైన విద్యా వాతావరణం కోసం అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ, సిబ్బంది పాల్గొన్నారు.

# సింగరేణి బొగ్గు గనులలో ఆగస్టు నెలలో 77% సాధించిన ఉత్పత్తి

## సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ రామచందర్




**మణుగూరు సూర్య (మేజర్ న్యూస్) –** మణుగూరు ఏరియాలో బొగ్గు గనులలో ఆగస్టు నెలలో 77 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించామని సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ తెలిపారు. శనివారం జీఎం కార్యాలయంలో ప్రింట్ %డ% ఎలక్ట్రానిక్ మీడియాతో జరిగిన సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు.ఆగస్టు నెలలో బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 7,58,500 టన్నులు కాగా, వాస్తవంగా 5,82,755 టన్నులు ఉత్పత్తి చేశామని తెలిపారు. ఇది లక్ష్యానికి 77 శాతం అని వివరించారు. ఏప్రిల్ 1 నుంచి ఆగస్టు 30 వరకు ప్రోగ్రెసివ్గా 44,18,000 టన్నుల లక్ష్యానికి గాను 45,32,786 టన్నులు ఉత్పత్తి చేసి 103 శాతం సాధించామన్నారు.అదేవిధంగా ఆగస్టు నెలలో 5,82,755 టన్నుల బొగ్గును రవాణా చేశామని, ప్రోగ్రెసివ్గా 45,19,605 టన్నులు రవాణా చేసినట్లు తెలిపారు. ఓవర్బర్డెన్ విభాగంలో లక్ష్యమైన 12 లక్షల క్యూబిక్ మీటర్లకు గాను 9.10 లక్షల క్యూబిక్ మీటర్లు తవ్వకాలు చేసి 76% సాధించామని చెప్పారు.మణుగూరు ఏరియాలో 2025 ఆగస్టు నెలలో పదవీ విరమణ చేసినవారికి, వైద్య కారణాలతో పదవీ విరమణ పొందిన వారికి, మరణించిన ఉద్యోగుల కుటుంబ సభ్యులకు పలు రకాల చెల్లింపులు నిర్వహించబడినట్లు ఏరియా అధికారులు తెలిపారు.ఉద్యోగుల సంక్షేమం, కుటుంబ భద్రత, వైద్య సదుపాయాలు, పదవీ విరమణ అనంతర ప్రయోజనాలు సమయానికి అందించడం తమ ప్రధాన లక్ష్యమని జీఎం దుర్గం రామచందర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఏజెంట్ కొండాపురం వీరభద్ర రావు, ఓసీ ప్రాజెక్టు అధికారి చంద్రశేఖర్, ఏరియా సెక్యూరిటీ అధికారి కే. శ్రీనివాస్, పర్యావరణ అధికారి జే. శ్రీనివాస్ రావు, డిజిఎం (పర్సనల్) ఎస్. రమేష్, డిజిఎం (సివిల్) శివప్రసాద్, డివై.సీఎంఓ జ్యోతిర్మై, ఏజిఎం (ఐఈడి) సిహెచ్. రాంబాబు, సీనియర్ ఎస్టేట్స్ అధికారిణి కే. స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలి

## రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి ..



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలనీ తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ, మున్సిపల్ వర్కర్ యూనియన్ మండల అధ్యక్షులు మూడు బిచ్చు,ఈసం మహేష్ లు కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ ఏడో తారీఖున హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన భవన్లో జరుగు రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. గ్రామపంచాయతీ కార్మికులు గ్రామపంచాయతీలను శుభ్రపరుస్తూ గ్రామ అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతూ అనేక ఇబ్బందుల్ని ఎదుర్కొంటున్నారని అన్నారు. పొద్దు స్తమానం గ్రామపంచాయతీలో విధులను నిర్వహిస్తూ చాలీచాలని వేతనాలతో కుటుంబ పోషణ భారం అవుతుందని వారు అన్నారు. గ్రామపంచాయతీ కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ జరుగు సదస్సును గ్రామ పంచాయతీ కార్మికులందరూ పాల్గొనీ జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి డి ప్రసాదు, నాయకులు కనకా ల అన్నాజీ, కత్తుల ఎర్రయ్య, మాలోతు తార్య, జినకా ప్రసాద్ , దుర్గ రాజేశ్వరి, బాబు, అన్నాజీ, సంపత్, మాడే వెంకటేశ్వర్లు, జంపన్న, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ నేతలు

## వధూవరులను ఆశీర్వదించిన రేగా, యల్లంకి, లకావత్ గిరిబాబు



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు ఇల్లంగి తిరపతి కుమారుని వివాహ వేడుకకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు, జిల్లా నాయకులు యల్లంకి సత్యనారాయణ,వైరా నియోజకవర్గ నాయకులు లకావత్ గిరిబాబు ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు. శనివారం స్థానిక యల్లంకి గార్డెన్ లో జరిగిన తిరపతి,హెలినా(లేటు)ల కుమారుడు వినోద్ కుమార్, ఆమని ల వివాహ వేడుకలో నాయకులు పాల్గొని నవ వధూవరులకు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు, సొసైటీ మాజీ చైర్మన్ పోలుదాస్ కృష్ణమూర్తి, సొసైటీ డైరెక్టర్ చాపలమడుగు రామ్మూర్తి, మాజీ జెడ్పీటీసీ భూక్యా కళావతి, బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు తాళ్లూరి రామారావు, రామకృష్ణ, పోతురాజు కృష్ణ, మాజీ వైస్ ఎంపీపీ కొండెం సీతాకుమారి, చందర్, బిక్కు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
ఆదివారం 31, ఆగస్టు, 2025

# ఇల్లందు ఏరియా కార్మిక సమస్యలను వెంటనే పరిష్కరించాలి





టీబీజీకేఎస్ ఇల్లందు ఏరియా ఉపాధ్యక్షులు జాఫర్ హుస్సేన్

**ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)–** సింగరేణి కార్మిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ వీసం కృష్ణయ్యకు తెలంగాణ బొగ్గని కార్మిక సంఘం ఇల్లెందు ఏరియా ఉపాధ్యక్షులు జాఫర్ హుస్సేన్ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. అనంతరం తెలంగాణ ఉద్యమ నాయకులు, ఫౌండర్ దిండిగల రాజేందర్, జాఫర్ హుస్సేన్ మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణిలో కారుణ్య నియామకాలను ఎత్తివేసే ప్రయత్నం చేస్తున్నదని, ఐఎన్టియుసి కార్మికులకు లేనిపోని భ్రమలు కల్పిస్తూ మభ్య పెట్టడానికి ప్రయత్నిస్తున్నదన్నారు. సింగరేణిలో కార్మిక కుటుంబాల సంక్షేమాన్ని దృష్టిలోపెట్టుకొని ఎన్ని అడ్డంకులు ఎదురైనా గత ముఖ్యమంత్రి కెసిఆర్ కారుణ్య నియమ కాలను తెచ్చారన్నారు. వాస్తవ లాభాలపై 35% వాటాను ప్రకటించాలనీ,కార్మికులకు ఆదాయపుపన్ను ను రద్దు చేయాలనీ, అలవెన్స్ లపై ఆదాయపన్ను ను యాజమాన్యమే చెల్లించాలనీ,అనారోగ్య సమస్య లతో మెడికల్ బోర్డ్ కి వెళ్లే కార్మికులందరిని అన్ ఫిట్ చేయాలఅని కోరారు. 24 నెలల సర్వీస్ కాల పరిమితిని 36 నెలలకు పెంచాలనీ,జూలై నెలలో ఫిట్ ఫర్ సేమ్ జాబ్ పంపిన 50 మంది ఉద్యోగులను తిరిగి మెడికల్ బోర్డు కు పిలిచి వారందరిని అన్ ఫిట్(ఇన్వాలిడేషన్) చేయాలని, వేలం పాట తో సంబంధం లేకుండా సింగరేణికి నూతన బొగ్గగనులు కేటాయించాలన్నారు. సింగరేణికి రాష్ట్ర ప్రభుత్వం నుండి రావాల్సిన రూ 43 వేల కోట్ల బకాయిలు వెంటనే చెల్లించాలనీ,కొత్త ట్రాన్సర్ పాలసీ ని రద్దు చేయాలి ట్రాన్సర్ పాలసీ పారదర్శకంగా ఉండేలా చూడాలన్నారు. మెడికల్,ట్రైనింగ్ పూర్తి చేసుకున్న డిపెండెంట్ లకు వెంటనే నియామక పత్రాలు ఇవ్వాలనీ,35 సంవత్సరాల నుండి 40 ఏళ్లకు వయసు పరిమితిని పెంచిన యాజమాన్యం వారిలో పదవ తరగతి సర్టిఫికెట్ లేని వారిని విజిలెన్స్ కు పంపడాన్ని నిలిపివేసి వారికి వెంటనే ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బొగ్గ గని కార్మిక సంఘం సెంట్రల్ కమిటీ సభ్యులు ఎంటెక్ మహేందర్,బిఆర్ఎస్ నాయకులు, కడకంచి వీరస్వామి,రాచపల్లి శ్రీను, పాలడుగు రాజశేఖర్ ,తుంగ మహేష్, నెమిలి నిఖిల్, శ్రీను, మ్మని గంటి శివ, బజారు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక హెల్త్ సెంటర్లో ఉన్న సమస్యలు పరిష్కరించాలి





సిపిఎం టౌన్ కార్యదర్శి లిక్కి బాలరాజు

**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్) –** పాత కొత్తగూడెం ప్రాథమిక హెల్త్ సెంటర్ లో గల సమస్యలను పరిష్కరించాలని సిపిఎం టౌన్ కార్యదర్శి లిక్కి బాలరాజు డిమాండ్ చేశారు. పాత కొత్తగూడెంలో గల ప్రాథమిక హెల్త్ సెంటర్లో ఉన్న సమస్యలు సిపిఎం బృందం అధ్యయనం చేసింది. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ హాస్పిటల్లో ఇద్దరు నర్సులు అవసరం ఉండగా ఒక్కరు మాత్రమే పనిచేస్తున్నారని, స్వీపర్ రిటైర్ అయ్యారని కొత్త స్వీపర్ పోస్టు ఇంకా మంజూరు కాలేదని తెలియజేశారు. అలాగే మినరల్ ఆర్వో వాటర్ ప్లాంట్ రిపేర్ లో ఉన్న పట్టించుకోవడంలేదని, డ్రగ్స్ స్టోర్ రూమ్ వర్షం వస్తే కురుస్తుందని దీనివలన మెడిసిన్ తడిసే ప్రమాదం ఉందని అన్నారు. హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ ద్వారా రావలసిన నిధులు రెండు సంవత్సరాల నుండి రాకపోవడం వలన హాస్పిటల్ అభివృద్ధి పనులు జరగడంలేదని, కనీసం ప్రహరీ గోడ కూలిపోతే నిర్మించడానికి కూడా డబ్బులు లేని దుస్థితి ఉందని ఆరోపించారు. ప్రహరీ గోడ లేకపోవడం వలన కుక్కలు పందులు పశువులు స్వైర విహారం చేస్తున్నాయని దీనివలన హాస్పిటల్ కి వచ్చే రోగులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హాస్పిటల్ సాయంత్రం నాలుగు గంటల వరకే ఉంటుందని తర్వాత పాత కొత్తగూడెం రెండు వార్డుల ప్రజలకు ఏ చిన్న ఆరోగ్య సమస్య వచ్చిన మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న పెద్ద ఆసుపత్రికి రావాల్సిందేనని అన్నారు అందుకని హాస్పిటల్లో 24 గంటలు వైద్య సదుపాయం అందించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హాస్పిటల్ అభివృద్ధికి నిధులు మంజూరు చేసి హాస్పిటల్ మరమ్మత్తులు చేయించాలని ఆర్వో వాటర్ ప్లాంట్ మరమ్మతులు చేయించాలని సీజనల్ వ్యాధులనుండి ప్రజలను కాపాడడానికి మెరుగైన వైద్య సదుపాయం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బయ్యా అభిమన్యు టౌన్ కమిటీ సభ్యులు మంద నాగకృష్ణ నాయకులు కుక్కల ముత్తేష్ షాహెబీ జబ్బ సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలి



**దమ్మపేట,సూర్య(మేజర్ న్యూస్)–** ఆదివాసి సంక్షేమ పరిషత్ చట్టబద్ధతలేని లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగిస్తేనే ఆదివాసులకు న్యాయం జరుగుతుందని ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర కోశాధికారి కొర్సా వెంకటేష్ దొర పేర్కొన్నారు. శనివారం జరిగిన సమావేశంలో అయన మాట్లాడుతూ లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని డిమాండ్ తో గత 15 సంవత్సరాల కాలం నుండి ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో ఉద్యమిస్తూనే ఉన్నామన్నారు. అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, సుప్రీంకోర్టు ద్వారా న్యాయం జరిగి లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగిస్తేనే ఆదివాసి విద్యార్థులకు భవిష్యత్తు ఉంటుందన్నారు. ఆదివాసి సంక్షేమ పరిషత్ మలిదశ ఉద్యమానికి శ్రీకారం చుట్టిందని ఆదివాసి విద్యార్థులు పెద్ద ఎత్తున ఉద్యమించాలని ఆదివాసి రాజకీయ ప్రజాప్రతినిధులు పూర్తి మద్దతు ప్రకటించి తమ భుజాలపై ఉద్యమాన్ని నడిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ జాతీయ నాయకులు తెల్లం రామారావు దొర, గడ్డం వెంకటేష్, కుంజా చిన్నబాబు, కుర్సం చిన్నరాజు, పాల్గొన్నారు.

# రవాణాశాఖని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే జారె

## ఆర్టీసీ బస్టాండ్ ల అభివృద్ధి కోసం వినతి పత్రం అందజేత



**దమ్మపేట,సూర్య(మేజర్ న్యూస్)–** అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందించేందుకు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ శనివారం హైదరాబాద్లో బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని వారి ఛాంబర్లో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధి కోసం వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే దమ్మపేట మందలపల్లి బస్టాండ్లను ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేయాలని అలాగే అశ్వారావుపేట పట్టణంలో మినీ బస్టాండ్ ను ఏర్పాటు చేసి నిధులు మంజూరు చేయాల్సిందిగా మంత్రి ని కోరారు.

# 15 ,16 వార్డుల అంగన్వాడి కేంద్రాలలో ఈసీసీఈ డే కార్యక్రమాలు

**ఇల్లందు ఆర్ స్థానిక సి, సూర్య (మేజర్ న్యూస్) –** స్థానిక 15 16 వార్డులోని అంగన్వాడి కేంద్రాలలో ఈసీసీఈ డే వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయా కేంద్రాలలోని శిశువులు వారి తల్లులతోపాటు అంగన్వాడి టీచర్లు ఆయాలు పాల్గొన్నారు. వేడుకల ప్రాముఖ్యతను గురించి టీచర్లు వివరించారు.

# కొత్తగూడెంలో మైనింగ్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలి





## పెండింగ్ స్కాలర్షిప్, రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి

## విద్యారంగ సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

## పి డి యస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ

**సుజాతనగర్, సూర్య (మేజర్ న్యూస్)–** తెలంగాణ రాష్ట్రంలో సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని గడచిన రెండేళ్ల నుండి కాలయాపన తప్ప సమస్యల పరిష్కారం దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేయలేదని పి డి యస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ అన్నారు. వీడియోస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే విద్యార్థి పోరుబాటయాత్ర శనివారం కొత్తగూడెం చేరుకున్న సందర్భంగా అబ్దుల్ కలాం ఇంజనీరింగ్ కాలేజీలో విద్యార్థులతో సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తులుగా ఆయన హాజరై ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగానికి సరిపడ నిధులు కేటాయించకుండా సంక్షోభంలో నెట్టి విద్యార్థుల జీవితాలతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటం ఆడుతుందన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ విడుదల చేయకుండా ఆశ్రమ వసతి గృహాలలోని విద్యార్థులకు కాస్మోటిక్,డైట్ చార్జీలు విడుదల చేయకుండా కాలయాపన చేస్తున్నారని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బొగ్గు నిక్షేపాలకు పుట్టినిల్లు అని ఈ ప్రాంత విద్యార్థులకు,యువకులకు ఉపాధి కావాలంటే భద్రాద్రి జిల్లాలు మైనింగ్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాల్సిందేనని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పి డి యస్ యూ జిల్లా నేత మునిగెల శివ ప్రశాంత్ మాట్లాడుతూ వసతి గృహాలలో విద్యార్థులు అసౌకర్యాల నడుమ తమ చదువులు కొనసాగిస్తున్నారని మరుగుదొడ్లు,సిథిలావస్థలో ఉన్న బిల్డింగుల మరమ్మతులు చేపట్టాలని,రక్షిత మంచినీరు,డైనింగ్ హాల్స్, వంట షెడ్లు తక్షణమే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థి పోరుబాట యాత్ర కు సంఘీభావంగా వ్యవసాయ కార్మిక సంఘం,వ్యవసాయ కూలీ సంఘం నాయకులు జాటోత్ కృష్ణ టియుసిఐ నాయకులు సతీష్ సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పిడియస్ యూ నాయకులు సాయి, రామ్ చరణ్,అబ్దుల్ గని,జార్జ్, శ్రావణి,సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు పాల్వంచ పట్టణ, మండల బిఆర్ఎస్ పార్టీ సమావేశాన్ని జయప్రదం చేయండి



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పర్యటనను విజయవంత చేయాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. శనివారం పాల్వంచలోని కొత్తగూడెం నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ బాధ్యులు వనమా వెంకటేశ్వరరావు నివాసంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సమావేశంలో పాల్గొన్నటువంటి నాయకులు మాజీ పాల్వంచ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కిలారు నాగేశ్వరరావు, పాల్వంచ పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంతపురి రాజు గౌడ్, పాల్వంచ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పూసల విశ్వనాథం, పాల్వంచ కో–ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్ లు మాట్లాడారు. సెప్టెంబర్ నెల 10 వ తేదిన కొత్తగూడెం నియోజక వర్గంలో పర్యటించనున్న నేపథ్యంలో ఆయన పర్యటనను విజయ వంతం చేయడానికి పాల్వంచ పట్టణ, మండల బిఆర్ఎస్ పార్టీ సమావేశం ఆదివారం పాల్వంచ భద్రాచలం రోడ్డులోని లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ హాల్ లో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడమైనదని తెలిపారు. కేటీఆర్ కొత్తగూడెం నియోజకవర్గ పర్యటనలో భాగంగా కొత్తగూడెం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కొత్తగూడెం నియోజకవర్గ నాయకులతో ఉదయం 11 గంటలకు సమావేశం ఉంటుందని తెలిపారు. ఈ సమావేశాన్ని జయప్రదం చేయడంలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గ భాధ్యులు వనమా వెంకటేశ్వరరావు అధ్యక్షతన పాల్వంచ పట్టణ, మండల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నట్లు ఈ సమావే శానికి ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశానికి పాల్వంచ పట్టణ, మండలంలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కో–ఆపరేటివ్ సొసైటీ డైరెక్టర్లు, బిఆర్ఎస్ పార్టీ సానుభూతిపరులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని ఈ సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరారు . ఈ సమావేశంలో ఎచ్చర్ల రమణమూర్తి నాయుడు, కనకాల బాలకృష్ణ, దాసరి నాగేశ్వరరావు, మడి సరస్వతి, ముగితే గురవయ్య, బట్టు మంజుల, దొడ్డి సురేష్, శీలం సమ్మయ్య గౌడ్, భూక్య చందు నాయక్, కాలేరు సింధు తపస్వి, గుండాల వెంకటనారాయణ, మడి ఈశ్వర్, యన్. వీరభద్రం, ఆర్ వి రమణ, కాలేరు అఖిల్ మహర్షి పాల్గొన్నారు.

## డీఎల్ ఆర్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

### లాభాల వాటాలో రూ 5 వేలు ఇచ్చిన ఇప్పించిన ఘనత ఐఎన్ టీయూసీదే

### ఐఎన్టీయూసీ కేజీఎం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్



**కొత్తగూడెంసింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)–** డిఎల్ఆర్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఎల్లప్పుడు కృషి చేస్తానని కేజిఎం ఏరియా ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ అన్నారు. శనివారం జీకే ఓసిలో డిఎల్ఆర్ ఉద్యోగులను రజాక్ కలిశారు. వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని, సింగరేణి లాభాల వాటాలలో కాంట్రాక్టు ఉద్యోగులకు రూ 5వేలు ఇప్పించిన ఘనత ఐఎన్టీయూసీ దే అని గుర్తు చేశారు. ఇంకా మెరుగైన వాటా ఇప్పించేందుకు కృషి చేస్తానని, ఐఎన్ టియుసి యూనియన్ కార్మికుల, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపు కుమారస్వామి, భీముడు,పోశం శ్రీనివాస్, కాసర్ల సమ్మయ్య ఓస్లీ వసంత్ రవీందర్ లక్ష్మణ్ రాజు దుర్గా సింగ్, పిట్ట శీను, ఎం శీను, కుమారి,పెద్దక్కలక్ష్మీ, అమృల్లా తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి లాభాల్లో కాంట్రాక్ట్ కార్మికులకు రూ. 20 వేలు బోనస్ ఇవ్వాలి

### సెప్టెంబర్ 12 ఛలో ప్రజా భవన్ కు వేలాదిగా కదిలి రావాలి

### జేఏసీ నాయకుల పిలుపు

### సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వద్ద విస్తృత ప్రచారం



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)–** సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న 36 వేల మంది కాంట్రాక్టు కార్మికుల జీవితాలతో చెలగాట మాడుతున్న రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం వెంటనే కాంట్రాక్టు కార్మికులకు జీతాలు పెంచాలని వారి సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 12 న చలో ప్రజా భవన్ కు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కాంట్రాక్టు కార్మిక సంఘాల నేతలు పిలుపునిచ్చారూ. జేఏసీ నాయకులు యాకూబ్ షా వలి , మల్లెల రామనాథం,భూక్య రమేష్, కందగట్ల సురేందర్, రవి మాట్లాడారు. శనివారం ఉదయం నుండి సాయంత్ర వరకు సింగరేణి ఏరియా , కార్పొరేట్ పని ప్రాంతాలలో కార్మికుల వద్ద విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. గత అనేక సంవత్సరాల నుండి కల్లబొల్లి మాటలు చెబుతూ కాంటాక్ట్ కార్మికులకు అన్యాయం చేస్తున్న పద్ధతిని వ్యతిరేకిస్తూ కాంట్రాక్టు కార్మికులకు వెంటనే కనీస వేతనం రూ 26వేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణి లాభాల్లో ఉందని ప్రకటించిన సింగరేణి యాజమాన్యం వెంటనే సింగరేణి అభివృద్ధిలో భాగస్వాములు అవుతున్న కాంట్రాక్టు కార్మికులకి ఈ లాభాల బోనస్ లో ప్రతి కార్మికుడికి రూ 20వేలు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 22 ని అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సింగరేణి యాజమాన్యాన్ని కోరారు. కనీస వేతనాల అమలు సుప్రీంకోర్టు ఉత్తర్వులు ఉన్నప్పటికీ బుట్ట దాఖలు చేసే విధంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఏమీ పట్టనట్టుగా వివరిస్తున్నారని విమర్శించారు. సింగరేణి కాంట్రాక్టు కార్మికులు చేస్తున్న శ్రమ వల్లనే సింగరేణి సంస్థ రక్షించబడుతుందని అభివృద్ధి బాటలో నడుస్తుందని పర్మినెంట్ కార్మికులతో సమానంగా పనిచేస్తున్న సింగరేణి కాంట్రాక్టు కార్మికుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చూస్తూ ఉండమని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ నాయకులు గూగులోత్ సక్రాం, బంగి, రాణి, పద్మ, విజయ్ , గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీదేవి పల్లి ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక



**లక్ష్మీదేవి పల్లి,సూర్య(మేజర్ న్యూస్)–** లక్ష్మీదేవి పల్లి మండల ప్రెస్ క్లబ్ నూతన కమిటీని శనివారం ఎన్నుకున్నారు .ప్రెస్ క్లబ్ అధ్యక్షుడుగా బానోత్ వీరు(నమస్తే తెలంగాణ). రెండవసారి ఏకగ్రీవం ఎన్నికయ్యారు. అదేవిధంగా కార్యదర్శిగా జోగం తారక్ (ఆంధ్రజ్యోతి),కోశాధికారిగా చావాల పురుషోత్తం(జనం సాక్షి), సహాయ కార్యదర్శిలుగా వాసాల చంద్రశేఖర్. (సాక్షి),కొట్టి శివ (దిశ) లను ఎన్నుకున్నారు. ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులుగా బానోత్ రాందాస్ (మెట్రో) ధారావత్ వెంకన్న (నవతెలంగాణ) చంద్రగిరి ప్రసాద్ (ప్రజాపక్షం) లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## శిక్షణ పొందిన పశువైద్యాధికారులతో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సమావేశం






**కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య (మేజర్ న్యూస్)–** జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధ్యక్షతన శనివారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో సి ఐ ఆర్ జి మక్దూం లో శిక్షణ పొందిన పశు వైద్యాధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా, జిల్లా పశువైద్య, పశుసంవర్ధక శాఖాధికారి డాక్టర్ ఎం. వెంకటేశ్వర్లు, మరియు ఉత్తరప్రదేశ్ రాష్ట్రం మత్తుర సమీపంలో సి ఐ ఆర్ జి మక్దూం లో మేకల పెంపకం, మేకపాలు మరియు వాటి ఉత్పత్తుల తయారీపై శిక్షణ పొందిన ముగ్గురు పశువైద్యాధికారులు పాల్గొన్నారు. సమావేశంలో శాస్త్రీయ పద్ధతిలో మేకల పెంపకం, స్థానిక మేక జాతుల అభివృద్ధి, కృత్రిమ గర్భధారణ, మెరుగైన విత్తనపు పోతుల లభ్యత, పశుగ్రాస రకాలు, దాణా మిశ్రమ పదార్థాల లభ్యత, సమయానుకూల ఆరోగ్య పరిరక్షణ చర్యలు వంటి అంశాలను చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మేకల పెంపకందారులకు అవగాహన కల్పించడం, షెడ్డు నిర్వహణ, పశుగ్రాస ఉత్పత్తి, అధిక మాంసకృతులు కలిగిన ఆహారం అందించడం, స్థానిక మేకల జాతుల జన్యు అభివృద్ధి వంటి అంశాలను పైలెట్ ప్రాజెక్టుగా ఒక గ్రామం నుంచి ఇద్దరు ఔత్సాహిక పశుపోషక రైతుల ద్వారా అమలు చేయడానికి ప్రణాళిక సిద్ధం చేసి తదుపరి సమావేశానికి సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జి. ఆనందరావు (ప్రాథమిక పశు వైద్య కేంద్రం, రామవరం), డాక్టర్ సిహెచ్. బాలకృష్ణ (ప్రాథమిక పశువైద్య కేంద్రం, సారపాక), డాక్టర్ వి. సంతోష్ (ప్రాథమిక పశువైద్య కేంద్రం, చంద్రుగొండ) పాల్గొన్నారు.

## పాఠశాలలో అపరిశుభ్రంగా మరుగుదొడ్లు





**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని కోయగూడెం గిరిజన ఆశ్రమ పాఠశాలలో నిత్యం విద్యార్థులు వాడుకొనే మరుగుదొడ్లు అపరిశుభ్రంగా ఉన్నాయని ,పిడిఎస్ యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన పోరు యాత్ర బృందం శనివారం తెలిపారు. భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి కోయగూడెం గిరిజన ఆశ్రమ పాఠశాల ను సందర్శించాలని పిడియస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ, జిల్లా నేత లు మునిగెల శివ ప్రశాంత్, బి.సాయికుమార్ లు మాట్లాడారు. జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న విద్యార్థి పోరుబాట యాత్ర బృందం శనివారం కోయగూడెం ఆశ్రమ పాఠశాలను సందర్శించినట్లు తెలిపారు. ఆశ్రమ పాఠశాలలోని మరుగుదొడ్లు, వంట పాత్రలు, మంచినీటి ట్యాంకులు, విద్యార్థులు పడుకునే డార్మెంట్లు, డైనింగ్ హాల్, పాఠశాల ఆవరణాన్ని పరిశీలించామన్నారు. వంటలు చేసేందుకు కట్టెలు ఉపయోగించి, గ్యాస్ బండలు వాడినట్లుగా బిల్లులు పెట్టుకుంటున్నారని, కాలిన కట్టెల నుండి వచ్చిన బొగ్గులను అమ్ముకుంటున్నారని,రెగ్యులర్ వర్కర్ల స్థానంలో కూలీలను ఏర్పాటు చేసుకొని, వర్కర్ల నుండి ,కూలీల నుండి కమిషన్ లు తీసుకుంటున్నట్లుగా ఆరోపించారు. దీనిపై అధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు మెనూ పాటించడంలో అవకతవకలు ఉన్నట్లుగా తెలిపారు. వంట రూమ్ లో డైనింగ్ హాల్లో శుభ్రత పాటించడం లేదని తెలిపారు. పాఠశాల భవనానికి కరెంట్ సప్లై మీటర్ల వద్ద వర్షం కురిసి, షార్ట్ సర్క్యూట్ అవుతుందని, తడవకుండా మీటర్ల వద్ద ఏమాత్రం ,జాగ్రత్త తీసుకోకుండా నిర్లక్ష్యంగా ఉంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి పోరాట యాత్ర బృందం నాయకులు రామ్ చరణ్, అబ్దుల్ గని, విష్ణువర్ధన్, జార్జ్,శ్రావణి,సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# పోరాటాల ద్వారానే వికలాంగుల, వితంతువుల పెన్షన్లు పెరుగుతాయి

-సీఎం రేవంత్ రెడ్డి పెంచడు - కేసీఆర్ ప్రశ్నించడు

-ప్రశ్నించని ప్రతిపక్ష బీఆర్ఎస్ నేత కేసిఆర్ పామ్ హౌస్ లో

-హైదరాబాదులో సెప్టెంబర్ 9న జరిగే మహా గర్జనను విజయవంతం చేయండి

-ప్రస్తుత పెన్షన్లు పెంచాలి - కొత్త పెన్షన్లు ఇవ్వాలి

-ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ





**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**

వికలాంగుల, వితంతువుల, వృద్ధుల ఓట్లతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వారిని మోసం చేస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని ప్రశ్నించవలసిన ప్రతిపక్ష నాయకుడు కెసిఆర్ అడ్రస్ లేకుండా పోయాడని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ విమర్శించారు. మండల కేంద్రంలోని ఎస్ఆర్ ఫంక్షన్ హాలు నందు మధిర నియోజకవర్గస్థాయి వికలాంగుల, వితంతువుల, వృద్ధాప్య పెన్షన్ దారుల మహా గర్జన సనాహక సదస్సు చింతకాయల వెంకటేశ్వర్లు అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి పరిపాలనలోకి వచ్చి 20 నెలలు గడిచిన, ఎన్నికల సమయంలో వికలాంగులకు పెన్షన్లు పెంచుతామని ఇచ్చిన హామీని ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని నిలదీయవలసిన ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ అసెంబ్లీకి రాడు, జనంలోకి రాడని ఆరోపించారు. సెప్టెంబర్ తొమ్మిదిన హైదరా బాదులో జరిగే మహా గర్జన సభకు వికలాంగులు, వితంతు వులు, వృద్ధులు, పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్, ప్రతిపక్షంలో ఉన్న కేసీఆర్ వికలాంగుల పెన్షన్ల గురించి పట్టించుకోకపోవడం వల్లనే ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తాను రాష్ట్రవ్యాప్తంగా పెర్షన్ల పెంపు కోసం, కొత్త పెన్షన్ల మంజూరు కోసం పోరాటం చేస్తున్నానని తెలిపారు. ప్రభుత్వం పెన్షన్లను పెంచుతుందని ఎదురు చూడవలసిన అవసరం లేదని, ఆ సమయం రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చామని ఇక పోరాటమే పరిష్కార మార్గం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ మోసం, ప్రతిపక్ష పార్టీ ల ముఖ్య నాయకుల వైఫల్యం వల్లనే వికలాంగుల పెన్షన్ పెంచడం లేదన్నారు. హైదరాబాదు నుంచి మహా గర్జన ప్రారంభం తర్వాత పెన్షన్లు పెంచటం, కొత్త పెన్షన్లు ఇవ్వటమో తేలిపోతుందని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన అంశాలను కూడా ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని ఎండగట్టాల్సిన ప్రతిపక్ష నాయకుడు ఫామ్ హౌస్ లో పడుకున్నారని విమర్శించారు. ఆనాడు ఎమ్మార్పీఎస్ పోరాటం వల్లనే ఆనాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆరోగ్య శ్రీ పథకం తీసుకువచ్చాడని తెలిపారు. కెసిఆర్, రేవంత్ రెడ్డి పేద కుటుంబంలో పుడితే వారి బాధలు తెలుస్తాయని, తాను నిరుపేద కుటుంబంలో పుట్టాను కాబట్టే పేదల సమస్యలు తెలుసునన్నారు. మందకృష్ణ మాదిగ తాను చేసిన పోరాటాల ఫలితంగా నాటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రసంగం, నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వికలాంగులకు ఇచ్చిన హామీల ప్రసంగాన్ని హాజరైన సభకులకు వినిపించారు. డిసెంబర్ 9 2023న కాంగ్రెస్ అగ్ర నేత సోనియా గాంధీ పుట్టిన రోజు సందర్భంగా

వికలాంగుల పెన్షన్ పెంచుతామని రేవంత్ రెడ్డి చేసిన ప్రసంగాన్ని మైకు ద్వారా వినిపించారు. ఈ సన్నాక సదస్సులో జాతీయ వికలాంగుల సంఘం అధ్యక్షురాలు భవాని చౌదరి మాట్లాడారు. మధిర నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున వికలాంగులు, వితంతువులు, వృద్ధులు హాజరయ్యారు. తొలుత మందకృష్ణ మాదికకు ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ ముందు పెద్ద ఎత్తున వికలాంగులు, వితంతువులు పూలు చల్లుతూ స్వాగతం పలికారు.

# అత్యంత ముఖ్యమైనది అన్నాదనం

**– ఏదులాపురం మున్సిపాలిటీ సాయి ప్రభాత్ నగర్ 2 రచ్చబండ సెంటర్**



**ఏదులాపురం మున్సిపాలిటీ సూర్య మేజర్ న్యూస్:**

ప్రతి ఏటా ఘనంగా జరిగే గణేష్ ఉత్సవాలు ఈసారి కూడా భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భక్తులు అత్యంత ముఖ్యమైనదిగా భావించే కార్యక్రమం అన్నదానం. ఏదులాపురం మున్సిపాలిటీ సాయి ప్రభాత్ నగర్ 2 రచ్చబండ సెంటర్ లోని గణేష్ మండపంలో కమిటీ సభ్యులుకలిసికట్టుగా ఈ అన్నదాన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు . అన్నదానం చేయడం ద్వారా ఆకలితో ఉన్నవారికి ఆహారం అందించడమే కాకుండా, గణపతి ఆశీస్సులు పొందుతామని మన ప్రగాఢ విశ్వాసమని కమిటీ సభ్యులు తెలిపారు. అన్నదానం చేస్తే మనసుకు ఎంతో సంతృప్తి కలుగుతుందని, భక్తులు ఉత్సాహంగా వచ్చి అన్నదానంలో పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించడం సంతోషాన్ని కలగజేస్తుందన్నారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా నిర్వహించే అన్నదానాలు భక్తి, సేవా కార్యక్రమాలను ప్రతిబింబిస్తాయన్నారు. అన్నదానాలు ప్రజల మధ్య ఐక్యతను, మానవత్వాన్ని పెంచుతాయని తెలిపారు. భక్తులందరూ కార్యక్రమాలలో పాలుపంచుకొని గణపతి దేవుడి అనుగ్రహానికి పాత్రులు అవటం ఆనందంగా ఉందన్నారు .

# భారత్ బలవన్మరణాల బలిపీఠం కాకుడదు

**– ఆత్మహత్య నివారణకమిటీ చైర్మన్ డాక్టర్ పరికిపండ్ల**



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి ఆగష్టు 30)జీవితలంలో విజ యం, వైఫల్యాలు సహజ మని,విజయానికి పొంగి పోయి, వైఫల్యాలకు కృంగిపోవద్దని ఆత్మహత్యల నివారణ కమిటీ చైర్మన్ పిరికిపండ్ల అశోక్, కారేపల్లి ఎస్సై బైరు గోపి లు అన్నారు. శనివారం కారేపల్లిలో ఆత్మహత్య నివారణ కమిటీ ఆధ్వర్యంలో సదస్సు జరిగింది. ఈసదస్సు వారు మాట్లాడుతూ అత్మహత్యల నివారణ సామాజిక బాధ్యత అని, సమస్యలతో కృంగిపోతున్న వ్యక్తులకు ధైర్యం కల్పించాలని కోరారు. తనకి ఎవరూ లేరనే, అగాధాన్ని పూడ్చే ప్రయత్నంతో భరోసా నింపాలన్నారు. కష్టాల్లో ఉన్న వ్యక్తి తనకు అన్ని దారులు మూసుకుపోయాయనే ఆలోచనతో ఆత్మహత్య ప్రయత్నం చేస్తారన్నారు. ఆరోగ్యమిత్ర స్వచ్ఛంద సంస్థ గత ఇరవై ఏండ్లుగా ఆత్మహత్యల నివారణకు కఅషి చేస్తూ ఇప్పటివరకు 28 మంది జీవితాలను కాపాడటం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఆత్మహత్య నివారణ మార్గాలు, జీవిత సంఘర్షణ, ఆధ్యాత్మిక పరిష్కార మార్గాలు, యోగా వంటి ఆంశాలపై వివరించారు. అనంతరం ఆత్మహత్యలపై రూపొందించిన కరపత్రాన్ని ఆవిష్కరించి, ఆత్మహత్యలు చేసుకోబోమని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకట్‌రెడ్డి లతోపాటు, సామాజికవేత్తలు కందగట్ల వెంకన్న, గోపిశెట్టి సత్యనారాయణ, భూక్య అబ్దుల్ కలాం పాల్గొన్నారు.

# వికలాంగులకు వృద్ధులకు వితంతువులకు,చేయూత పెన్షన్ దారులకు

*-ప్రభుత్వం ఇచ్చిన హామీ నెరవేర్చకపోతే తాడోపేడు తెలుసుకుంటాం*

*-సెప్టెంబర్ 9 హైదరాబాదు హక్కుల సాధనకు లక్షలాది మంది తరలిరండి*

*-మహా జననేత పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ*



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వంపై పెన్షన్ దారులు తాడో పేడో తెలుసుకునేందుకు సెప్టెంబర్ 9న హైదరాబాద్ లక్షల మంది తరలిరావాలని మహా జననేత పద్మశ్రీ అవార్డు గ్రహీత మాదిగల ముద్దుబిడ్డ మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. నేలకొండపల్లి మండల కేంద్రంలో శ్రీకర గార్డెన్ ఫంక్షన్ హాల్ లో జరిగిన వృద్ధులు,వితంతువులు, వికలాంగులు,చేయూత పెన్షన్ దారుల సన్నాహక గర్జనలో మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ... వికలాంగులకు 6000 వేలు,సమస్త చేయుత పెన్షన్ దారులకు 4000 రూపాయలు సెప్టెంబర్ 8 లోపే పెంచాలని డిమాండ్ చేశారు. లేకపోతే సెప్టెంబరు 9న హైదరాబాద్ చేరుకొని ప్రభుత్వం నిలదీస్తామని అన్నారు.సీఎం రేవంత్ రెడ్డితో తాడోపేడు తెలుసుకుంటామని మహాజననేత హెచ్చరికలు జారీ చేశారు.సెప్టెంబర్ 9న హైదరాబాదుకి లక్షలాదిమంది తరలిరావాలని పిలుపునిచ్చారు. ఇచ్చిన హామీని రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జాతీయ,రాష్ట్ర,జిల్లా, మండల నాయకులు సామినేని భవాని చౌదరి, కట్టేకోల వెంకటేశ్వర్లు గౌడ్, బొజ్జ జీవరత్నం, సీతారాములు చెరుకుపల్లి శ్రీను,అజ్మీర భారతి, గుంజులూరి రాంబాబు, ఇనుప ఉపేందర్,తాడేటి మల్లికార్జున్,రంగా, వీరబాబు,షేక్ సైదాబీ, సయ్యద్ సైదాబీ ఎంఆర్పిఎస్ ఎంఎస్పి నాయకులు జిల్లా అధ్యక్షుడు తురుగంటి అంజయ్య మాదిగ, మాదాసు వెంకన్న,తోళ్ళ సురేష్,తొళ్ళ వెంకన్న,పొట్టపెంజర బాలస్వామి,వడ్లమూడి వెంకటేశ్వర్లు, పులిపాటి వెంకన్న,కొలిపొంగు వెంకటరావు,లంజేపల్లి గోవింద సురేష్,పడిశాల నాగేశ్వరరావు,జనార్ధన్, గుండెపోగు శ్రీకాంత్, ఎంద్రాతీ గోపాల్ రావు, భద్రం,వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు సహకరించాలి

## -ఎంపీడీఓ.యం.యర్రయ్య

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు సహకరించాలని నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం జరిగిన రాజకీయ నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... త్వరలో జరగనున్న ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు నాయకులు సహాకారం చాలా అవసరం అన్నారు. ఎన్నికల సంఘం నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని సూచించారు. జిల్లాలోనే మండలం ఆదర్శంగా ఎన్నికలు నిర్వహించిన ఘనత ను సమన్వయంతో సాధించేందుకు సహకరించాలని కోరారు. ఓటర్ల జాబితా పై అభ్యంతరాలు పరిశీలన చేస్తున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో తహశీల్దార్ వి.వెంకటేశ్వర్లు, మండల పంచాయతీ అధికారి శివ. ఎస్సై సంతోష్,వివిధ రాజకీయ పార్టీల నాయకులు మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు,కె.వీ.రెడ్డి,ఏటుకూరి రామారావు, నెల్లూరి భద్రయ్య,కర్నాటి



భాను ప్రసాద్ బొడ్డు బొందయ్య,బచ్చలకూరి నాగరాజు, గరిడేపల్లి రామారావు ఆరికట్ల కొండలరావు,మల్లెల గోవిందరావు,షేక్ హుస్సేన్,మాదాసు ఆదాము,సూరేపల్లి జ్ఞానరత్నం,బోయిన బలరాం మోరం మల్లయ్య, సోడే పొంగు ప్రశాంత్,కడియాల నరేష్,చిర్ర భిక్షం తదితరులు పాల్గొన్నారు.


సూర్య
www.suryaa.com
ఆదివారం 31 ఆగష్టు 2025

# జిల్లాలో నూతన కార్డుదారులకు రేషన్ బియ్యం సరఫరా

## -748 దుకాణాలు...5.788 మెట్రిక్ టన్నుల బియ్యం
## -జిల్లా సివిల్ సప్లై జిల్లా మేనేజర్ జీ.శ్రీలత

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలో నూతన కార్డుదారులకు కూడ ఈ నెల లో రేషన్ బియ్యంను అందించనున్నట్లు జిల్లా సివిల్ సప్లై జిల్లా మేనేజర్ జీ.శ్రీలత తెలిపారు. మండల కేంద్రంలోని మండల లెవల్ స్టాక్ పాయింట్ ను శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు.గోడౌన్ లోని బియ్యం నిల్వలను తనిఖీ చేశారు.బియ్యం దుకాణాలకు సరఫరా విషయం పై సివిల్ సప్లై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆమె విలేకర్ల సమావేశంలో మాట్లాడారు...జిల్లాలో నూతన కార్డుదారులకు కూడ బియ్యం ను అందించేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ నెలకు సంబంధించి 748 రేషన్ దుకాణాలకు 5,783 -మెట్రిక్ టన్నుల బియ్యం ను కేటాయించినట్లు తెలిపారు. శుక్రవారం నాటికి 3.152 మెటిక్ టన్నుల బియ్యం రేషన్ దుకాణాలకు చేరినట్లు తెలిపారు. మరో రెండు రోజులలో జిల్లాలోని అన్ని దుకాణాలకు బియ్యం చేరాలని ఆదేశించినట్లు తెలిపారు. అందుకు అవసరమైన రవాణా



తగినట్లుగా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. అనుకున్న సమయం కు బియ్యం దుకాణాలకు చేరాలని సూచించారు. ట్రాన్స్పోర్ట్ విషయంలో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. రేషన్ డీలర్ల తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన ఆందోళన వచ్చే నెల 5వ తేదీ నాటికి పరిష్కారం జరగవచ్చునని పేర్కొన్నారు. బియ్యం పంపిణీకి ఎలాంటి అడ్డంకులు లేకుండా ప్రభుత్వం చూస్తుందని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో సివిల్ సప్లై అధికారులు పాల్గొన్నారు.

# తనికెళ్లలో ఘనంగా బలరామ జయంతి



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**

మండల పరిధిలోని తనికెళ్ళ గ్రామంలో బలరాం జయ ంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. జయంతిని పురస్కరించుకొని గ్రామంలో 65 సంవత్సరాలు పైబడిన రైతులను శాలువల కప్పి సత్కరించారు.అనంతరం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జలగం కుమారస్వామి,అఖిల భారతీయ రోజుగర్ ఉపాధి కల్పన ప్రముఖ్ హాజరై మాట్లాడుతూ రైతులంత సంఘటితంగా ఉన్నప్పుడు మాత్రమే అనుకున్నది సాధించుకోవచ్చని,మద్దతు ధర,ప్రభుత్వం నుండి ప్రోత్సహం ఉంటుందన్నారు.సమాజంలో సినీ ప్రముఖులకు,రాజకీయ నాయకులకు గుర్తింపు ఉంటుందనీ (జై కిసాన్ )దేశానికి అన్నం పెట్టే క రైతులను విస్మరిస్తున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు.బలరాముడు జయంతి సందర్భంగా ప్రతి సంవత్సరం వ్యవసాయం చేస్తున్నటువంటి రైతులను సత్కరించుకోవాలని పిలుపునిచ్చారు.మండలంలో ఉప్పలచిలక గ్రామానికి చెందిన సోమ దర్యా సింగ్(31) ఎల్ అండ్ టి లో ఉద్యోగం వచ్చినప్పటికీ వ్యవసాయం మీద మక్కువ తో డ్రాగన్ ఫ్రూట్స్, మష్రూమ్స్ పండిస్తూ యువకులకు ఆదర్శంగా వున్నడని శాలువాలతో సత్కరి అభినందించారు.ఈ కార్యక్రమంలో మందడపు రామారావు ఖమ్మం జోనల్ కార్యదర్శి, కవిడ మురళీకృష్ణ గారు మాతృభూమి వైరా ఎఫ్ఈఓ చైర్మన్, బండారు సత్యనారాయణ బీ జె ఎస్ మండల అధ్యక్షులు,కొండపర్తి నరేష్, యాస సత్యనారాయణ కవిడ రాంబాబు, ఆదినారాయణ అదేవిధంగా పెద్ద ఎత్తున మహిళా రైతు కూలీలు పాల్గొనడం జరిగింది.

# ఎంవీ పాలెంలో స్మశాన వాటికకు స్థలం కేటాయించండి...

## -కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు పాపిట్ల
## -నివేదిక ఉన్నతాధికారులకు అందజేస్తాం... రెవెన్యూ అధికారులు...

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్**

:ఖమ్మం రూరల్ మండలంలోని ఎం.వెంకటాయపాలెంలోని సర్వే నెంబర్ 396లో స్మశాన వాటికకు స్థలం కేటాయించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి (కేవీపీఎస్) రాష్ట్ర నాయకులు పాపిట్ల సత్యనా రాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.స్మశాన వాటికకు స్థలం కేటా యించాలని కోరుతూ కేవీపీఎస్ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు, ఆందోళనలు నిర్వహించారు.ఈ సందర్భంగా రెవిన్యూ అధికారులు శనివారం స్మశాన వాటిక స్థలాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా సత్యనారాయణ, సంఘం మండల కార్యదర్శి పగిడిపల్లి వెంకట్రావు మాట్లాడుతూ...సర్వే నంబర్ 396లో ఐదు ఎకరాల ప్రభుత్వ స్థలం ఉందని,అందులో కొంత భాగంలో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మించారని, కొంత భాగం పాత స్మశాన వాటిక ఉన్నదని,అ స్మశాన వాటిక గల భూమిలో నుంచి ఖమ్మం-కురవి నేషనల్ హైవే రహదారి వెళ్ళటం వలన స్మశాన వాటిక రహదారిలోకి వెల్లిందని,ఆ స్మశాన వాటిక పక్కనే ఉన్న మిగతా స్థలాన్ని స్మశాన వాటికకు కేటాయించాలని రెవిన్యూ అధికారులకు విజ్ఞప్తి చేశారు.దళితులకు స్మశాన వాటిక లేకపోవడంతో ఎవరైనా చనిపోతే



తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు తెలిపారు.జీవో నెంబర్ 1235 ప్రకారం ప్రతి దళిత వాడకు రెండు ఎకరాల భూమిని స్మశాన వాటిక స్థలంకు కేటాయించాలని జీవో ఉన్నప్పటికీ అధికారులు జీవో ను ఫాలో కావడం లేదన్నారు.స్థల పరిశీలనకు వచ్చిన సర్వేయర్ సతీష్ రెడ్డి,ఆర్ఐ క్రాంతి స్మశాన వాటిక సమస్య ను నివేదిక రూపంలో ఉన్నతాధికారులకు అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ఏపూరి వరకుమార్ ,వడ్లమూడి మల్లయ్య,పాపిట్ల శ్రీను,గుర్రం మాధవరావు,నాగయ్య,నంద్ర రవి,గోపయ్య,వడ్లమూడి ముత్తయ్య,పాపిట్ల తిరుపతి రావు,పవన్,అనిల్, మధు,కృష్ణ,రంజిత్, నాగరాజు,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఎన్ఎంలకు ఎన్సీడీ ఆన్లైన్ విధులు వద్దు

## -వైద్యాధికారికి ఏఎన్ఎంల వినతి



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి ఆగష్టు 30) సింగరేణి మండల ఏఎన్ఎంలకు అక్రమిత వ్యాధులకు సంబంధించి అన్లైన్ పనులతో పని ఒత్తిడి పెరిగిందని దాని నుండి ఏఎన్ఎంలకు మినహాయింపు ఇవ్వాలని కోరుతూ శనివారం కారేపల్లి మండల వైద్యాధికారి డాక్టర్ బీ.సురేష్కు వినతిపత్రం అందజేశారు.ఈసందర్భంగా ఏఎన్ఎం లు మాట్లాడుతూ అసంక్రమిత వ్యాధుల నిర్ధారన ప్రకియలో ఏఎన్ఎంలు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి అఫ్లైన్లో రిపోర్టులు తయారు చేయాలని ఉన్నతాధికారులు సూచించారని, కాని ఇప్పుడు అన్లైన్ ఎంట్రీ చేయాలని ఆదేశిస్తుండటంతో ఏఎన్ఎంలకు పని ఒత్తిడి పెరిగి మానసిక రుగ్మతలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. క్షేత్రసాయిలో వైద్య సేవలు అందిస్తూ అన్లైన్ పనులు చేయలేక పోతున్నామన్నారు. రోజుకు 12 గంటలు పని చేస్తూ ఒత్తిడికి గురవుతున్నట్లు తెలిపారు.వెంటనే ఎఎన్ఎంలకు ఆన్లైన్ పనుల నుండి మినహాయింపుఇవ్వాలనికోరారు.ఈకార్యక్రమంలో కారేపల్లి మండలం ఏఎన్ఎం లు పాల్గొన్నారు.

# సిపి ఎస్ను వెంటనే రద్దు చేయాలి..!

## - కామేపల్లి పిఆర్టియు శాఖ డిమాండ్.

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

సెప్టెంబర్ 1న హైదరాబాదులోఇందిరా పార్క్ వద్ద పి ఆర్ టి యు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహాధర్నా కార్యక్రమంలో సిపిఎస్ ఉద్యోగులు ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కామేపల్లి మండల పి ఆర్ టి యు అధ్యక్ష కార్యదర్శులు పి రాములు టి వెంకన్న కోరారు శనివారం కామేపల్లి లో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ కంట్రీ బుషణ్ పెన్షన్ స్కీము వెంటనే రద్దు చేయాలని తెలంగాణలోని ఉద్యోగ ఉపాధ్యాయులందరికీ పాత పెన్షన్ విధానం అమలు పరచాలని కోరారు అదేవిధంగా గత కొద్ది కాలంగా పెండింగ్లో ఉన్న ఉపాధ్యాయులకు సంబంధించిన మెడికల్ బిల్లులు జిపిఎఫ్ బిల్లులు సరెండర్ లీవ్ బిల్లులు మొదలైన బిల్లులను వెంటనే మంజూరు చేయాలని పెండింగ్లో ఉన్న డి ఏ లను మంజూరు చేయాలని కోరారు అదేవిధంగా గత డిసెంబర్లో తమ న్యాయమైన సమస్యలను పరిష్కారం కోసం సమ్మె చేసిన కేజీబీవీ సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాలానికి వేతనాన్ని వెంటనే మంజూరు చేయాలని అదేవిధంగా సమగ్ర కుటుంబ




సర్వే చేసిన ఉపాధ్యాయులందరికీ గౌరవ వేతనాన్ని వెంటనే చెల్లించాలని కోరారు ఈ సమావేశంలో నాయకులు నునావత్ వెంకన్న మురళీధర్ రెడ్డి ,లకావత్ బాలాజీ, హరిప్రసాద్ ,బండారు కోటేశ్వరరావు, వెంకట్ రెడ్డి, జైబా, మాలిక , గుడిపూడి శ్రీనివాసరావు మూన్య, పవన్, వెంకట్ రెడ్డి రాంబాబు ,గంగ తదితరులు పాల్గొన్నారు.

# మార్వాడీ గో బ్యాక్ ఉద్యమం ఎనక వాస్తవాలను పరిశీలించాలి!

**ఖమ్మం (సూర్య బ్యూరో):**
గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో తెలంగాణ నుంచి ఆంధ్రులు గో బ్యాక్ నినాదం కాని, ఇప్పుడు తెలంగాణ రాష్ట్రం నుంచి మార్వాడీలు గో బ్యాక్ నినాదం గాని భావోద్యేగ పరంగా వినటానికి బాగుంటాయి, కానీ అవి నిజంగా ఆచరణ ఆత్మకమైన నినాదాలేనా?ఈరోజు మార్వాడీలే కాకుండా ప్రపంచీకరణలో భాగంగా విదేశీ, స్వదేశీ బౌలజాతి కంపెనీలు కూడా వచ్చి ఆఫ్ లైన్, ఆన్లైన్, రిటైల్ వ్యాపార మార్కెట్లను ఆక్రమించాయి. వీరి షాపుల్లో గుమస్తాలు మాత్రమే ఉంటారు. రేట్లు పిక్స్ చేసేది ముంబై, కలకత్తా, బెంగళూరు, ఢిల్లీ, హైదరాబాద్, తమిళనాడు, చెన్నై లాంటి పెద్ద పెద్ద నగరాల్లో ఉంటారు. రేట్లు తగ్గించేది ఉండదు. మొత్తం ఆన్లైన్ లోనే రేట్లు చెప్పేది. రేటు కొంచెం తగ్గియండి అంటే గుమస్తా మా చేతుల్లో ఏమి లేదు అంతా ఆన్లైన్లోనే చూసుకోండి అని అంటాడు. ప్రతిదీ రేట్ కూడాఆన్లైన్లోనే ఉంటాయి. ఈ విధానాల వల్ల స్థానిక వ్యాపారాలను బాగా దెబ్బ కొట్టాయి. ఈ వ్యాపారాలలో మన దేశంలో ఉన్న అనేక రాష్ట్రాలలో వ్యాపార వేత్తలు పెద్ద పెద్ద కాంట్రాక్టర్లు, పెట్టుబడిదారులు, తదితరులు అందరూ పేద ధనిక వర్గాలని దోచుకున్న వాళ్లేబడా జ్యువలరీ షాపులు, ఫర్నిచర్ షాపులు, బట్టల షాపులు, మిల్లులు, హార్డ్వేర్ కంపెనీలు వచ్చి చేనేత రంగాన్ని చేతివృత్తుల రంగాల్ని చావు దెబ్బ కొట్టాయి.పేద మధ్యతరగతి ప్రజలను దోచుకునే దాంట్లో రాజస్థాన్, గుజరాత్ మార్వాడిలే కాకుండా మన మనదేశంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అండదండలతో ఉన్న వ్యాపారవేత్తలు, పెట్టుబడిదారులు, కోటీశ్వరులు, దేశానికి స్వతంత్రం వచ్చిన దగ్గర్నుంచి దోచుకునే దాంట్లో అందరూ ఒక్కటే అనేది ఇప్పుడు రాష్ట్రంలో చర్చ జరుగుతుంది. చిన్న అగ్గిపుల్ల ఒక పెద్ద అడవిని తగలబెట్టినట్టుహైదరాబాదులో కారు పార్కింగ్ వద్ద జరిగిన చిన్న వివాదమేఆ మార్వడి గో బ్యాక్ నినదానికి దారి తీసిన పరిణామాల్ని మనం పరిశీలించాలి. అసలు ఈ మార్వాడీలు ఎక్కడ నుంచి వచ్చారు.. వీళ్ళ వ్యాపారాలు, వీళ్ళ సంప్రదాయాలు, వీళ్ళ సంస్కృతిని పరిశీలిస్తే..రాజస్థాన్లో కరువు కాటకాలు వచ్చినప్పుడు అక్కడ నుంచి మార్వాడీలు వలసలు దేశంలో ఈ విధంగా ప్రాంతాలతో పాటు మన హైదరాబాద్ స్వతంత్ర పూర్వం నుంచే వచ్చారు. వీరు రాజస్థాన్లో ఒక ప్రాంతానికి చెందినవారుగా వీరి భాష రాజస్థానీ గుజరాత్ కుదగ్గరగా ఉంటుంది. వీళ్లలో అనేక తెగలుగా కులాలుగా ఉంటారు. మార్వాడి బ్రాహ్మణులు, మార్వాడి రాజ పుత్రులు, మార్వాడి ముస్లింలు, మార్వాడి సిక్కులు, మార్వాడి జైనులు..ఇట్లా చాలా కులాలతో ఏర్పడి ఉన్నారు.
మార్వాడీలు ఆల్ ఇండియా ఫెడరేషన్ పేరుతోటి సంఘం ఉన్నది వీళ్ళకి వ్యాపారంలో మంచి ఐక్యత ఉన్నది. దేశంలో వీళ్లు ఎక్కడ ఉన్న వ్యాపారంలో ఐక్యత సంస్కృతి సంప్రదాయాలలో ఐక్యత ఉంటుంది. వీళు మన దేశం వలసలు వచ్చి వంద సంవత్సరాలు పైనే అవుతున్నది అనే చరిత్ర చెబుతున్నది. వీళ్లు పిల్లలకు వ్యాపార సంస్కృతి ఎక్కువ నేర్పుతారు. మన లాగా చదువులు ఉద్యోగాలు వ్యవసాయాలు పైన దృష్టి పెట్టరు. వీళ్లు కేవలం పిల్లలు చదువులు కొద్దిగా చదివించి వ్యాపారంలోకి పంపుతారు. వాళ్ళ ఆచారములు ఉద్యోగం చేస్తే లాభం ఉండదు బానిస బతికే ఉన్నట్లుగా ఫీల్ అవుతారు. ఒకరి కింద ఎందుకు పని చేయాలి అనేఆలోచన వాళ్లది వాళ్లు గవర్నమెంట్ జాబులది ప్రయత్నం చేయరు. ముఖ్యంగా వాళ్ల పిల్లలను వ్యాపారం వైపే పంపిస్తారు. వ్యాపారం నేర్పుతారు. సొంత ఊర్లోనే ఉండాలని లేదు. సొంత రాష్ట్రంలోని ఉండాలనేది లేదు లాభం కోసం ఎక్కడికైనా పంపిస్తారు, వెళ్లిపోతారు. నేర్చుకున్నాక తల్లిదండ్రులు పెట్టుబడులు పెడతారు లాభాలు మాత్రమే పిల్లలు ఖర్చు పెడతారు. పెట్టుబడి తిరిగి తల్లిదండ్రులకు ఇవ్వాల్సిందే ఈ రకంగా క్రమశిక్షణగా వ్యాపారం చేస్తారు .వ్యాపా రవేతల పేర్లు ఉదాహరణకు కొన్ని మాత్రమేముఖ్యంగా వ్యాపార రంగంలో ప్రపంచంలో అనేక దేశాలలో గుజరాతీలు రాజస్థాన్ నీలు నుంచి వ్యాపార రంగంలో 1. లక్ష్మీ విట్టల్ నుంచి 2. అగర్వాల్ 3. బజాజ్ 4. జిందాల్. గోయంక 5.లోగా 6. బిర్లా 7. బిరియాని 8.సిక్రీమ్ 9.డాన్ మియా 10. మందలి 11. ఖండంవాల్ 12.జయనివల...ఇది సోషల్ మీడియాలో సమాచారం మాత్రమే ఇంకా చాలా మంది ఉంటారు మరి కొంతమంది ప్రపంచ వ్యాపార ప్రాక?ృత అంత మార్వాడి వాళ్ళే టాప్ బిజినెస్ కమిటీల్లో ఉండవచ్చు.ఈ మధ్యకాలంలో గుజరాత్ సంబంధించిన మార్వాడీలు మన తెలంగాణ రాష్ట్రం తో పాటే అనేక రాష్ట్రాలలో అనేక దశాబ్దాలుగా మన హైదరాబాదు మన రాష్ట్రంలో అన్ని జిల్లాల కేంద్రాలలో, అన్ని మండల కేంద్రాల్లో వాళ్ళ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా నడుస్తుంది. ప్రధానంగా మార్వాడీలు వాళ్ళ ఐక్యతగా మన దేశంలో ముఖ్యమైన రాష్ట్రాల నుంచి ఇతర దేశాల నుంచి తక్కువ రేట్ కి సరుకుని తీసుకొచ్చి వ్యాపారాలు ట్యాక్స్ కట్టలేకుండా రెండవ రకం సరుకు తీసుకొచ్చి అమ్ముతున్నారనేది ప్రభుత్వాలకు ట్యాక్స్ కట్టకుండా తప్పించుకుంటున్నారని ఒక వాదన నడుస్తుంది. వాండ్ల ఆర్థిక లావాదేవీలు విపరీతంగా విస్తరించాయి, వాళ్ళ వ్యాపారం ముందు మన వ్యాపారులు మన చేతివృత్తులు మన కులవృత్తులు మొత్తం దెబ్బ తిన్నవి, చిన్న సరుకుల్లో కూడా గుట్కా ప్యాకెట్లు, అంబర్ ప్యాకెట్లు, పాన్ పరాకు, ఢిల్లీ మిఠాయి, పానీ పూరి, పావు బాజీ, హల్ది మిఠాయి, హల్దీ రాము, కాలు బాజీ, కాలు బాటి, ఇలాంటి మన సంస్కృతికి భిన్నమైన ఆహారాలు మనకు అలవాటు వాళ్లేచేశారనేది రాష్ట్రంలో ఒక చర్చ జరుగుతున్నది .ఈచిన్న వ్యాపారం నుంచి ఇవ్వాళ మన రాష్ట్రంలో పెద్ద పెద్ద వ్యాపారులుగా పెరిగారు అనేది వాస్తవం. ఒకప్పుడు మన భారతదేశాన్ని బ్రిటిష్ వాడు దోచుకున్నాడు మొదట కాఫీలు,టీలు ఇతర వ్యాపారాల ద్వారా అక్కడ నుంచి చిన్న వ్యాపారం నుంచి పెద్ద వ్యాపారాలు చేస్తూ చిన్నచిన్నగా రాజకీయ రంగంలోకి జొరబడి ఈ దేశాన్ని 200 సంవత్స పైగా పరిపాలించి మనల్ని పేల్చి పిప్పి చేసి పోయాడు. మనము చదువుల్లో లేము ఉద్యోగాల్లో లేవు ఆర్థిక వనరుల్లో లేవు వ్యాపారంలో కూడా మనము లేవు. మనం చేసిందల్లా బ్రిటిష్ వాడికి ఎట్టి చాకిరి గులాంగిరి. మనము తిరగబడితే తన్నులు తిన్నాం జైలు పాలైన మనవాళ్లు దేశం స్వతంత్రంకోసంప్రాణ త్యాగాలు చేసి చనిపోయారు. మనకు మిగిలింది ఆ రోజుల్లో వీదే అనేది మనం గుర్తు పెట్టుకోవాల్సిన అవసరం ఉన్నది.అట్లాగనే ఇప్పుడు గుజరాతి మార్వాడి వాడు వ్యాపారంలో వాళ్లే ఉంటున్నారు విళ్ళతోపాటు మనదేశంలో అనేక వర్గాలలో లక్షల కోట్ల రూపాయలు సంపాదించిన సంపన్నులు ఉన్నారు.



రాజకీయ నాయకులకు విరాళాలు చందాలు ఇచ్చేదాంట్లో వాళ్లే ఉన్నారు. ఈ దేశ సంపదని దోచుకునేటోళ్లు వాళ్లే ఎక్కువ ఉన్నారు అనేది చర్చ జరుగుతుంది. బ్రిటిష్ వాడు మన దేశాన్ని ఏలుకొని సుదీర్ఘంగా ఉండి దోచుకొని పోయాడు కానీ ఇప్పుడు స్వతంత్రం వచ్చాక మనదేశంలోనే లక్షల కోట్లు ఆస్తులు సంపాదించుకొని మనవాళ్లే కొద్దిమంది సంపన్నులు ప్రపంచ మార్కెట్లో పోటీ పడుతున్నారు మన దేశానికి స్వతంత్రం వచ్చినాక మనదేశంలోనే మన ప్రజలని దోచుకొని ఇతర దేశాలలో దాచుకుంటున్నారు. మనం ఎవరి మీద పోరాటం చేయాలి... అప్పుడేమో బ్రిటిష్ సామ్రాజ్యవాదం మీద పోరాటం చేశాం దేశ నాలుగు మూలల నుంచి ఐక్యతతో తరిమికొట్టాం మరి ఇప్పుడు ఎవరి మీద పోరాటం చేయాలి ఇప్పుడు చర్చంతా మార్వాడి మీద జరుగుతున్నది మనదేశంలో విలాంటి దోపిడి దారులు దేశవ్యాప్తంగా అనేక వర్గాలలో మనవాళ్లే ఉన్నారుఅప్పుడేమో ఇప్పుడు మన దేశంలోనే దోపిడీ చేసే వాళ్ళ పైన పోరాటం చేయాల్సిన పరిస్థితి ఉన్నది అప్పుడు ఒక్కడు దోపిడీ చేస్తే ఇప్పుడు మన వాళ్లే మనని దోపిడీ చేస్తున్నారు అసలు ఈ దోపిడీకి మూలం ఎవరు అనేది మనం దేశానికి స్వతంత్రం వచ్చాక మన దేశాన్ని మనమే పరిపాలించుకుంటున్నాము. పరాయి వాడి పీడ పోయింది అనుకున్నాం కానీ మన దేశంలో పరాయి వాడి కంటే ఎక్కువ దోపిడీ చేసేవాళ్లు తయారయ్యారు. దీనికి మూలం ప్రజల నుంచి ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వం గానీ కేంద్ర ప్రభుత్వం గానీ సంపన్న వర్గాలకు ఊడిగం చేస్తున్నవి పెట్టుబడుదారులకి పెద్దపెద్ద కాంట్రాక్టర్లకి పెద్దపెద్ద వ్యాపారవేతలకి అప్పులిచ్చి ఎలకోట్ల రూపాయలు అప్పులు తీసుకొని ఎగ్గొట్టినా కూడా వాళ్లకిరాయితీలు ఇచ్చి వాళ్ళనే చట్టసభల్లో పెట్టుకొని వాళ్లకే ఈ ప్రభుత్వాలు ఉపయోగపడుతున్నాయని చర్చ నడుస్తుంది. వాళ్ల నుంచి వచ్చిన వాళ్లే ఈ గుజరాతి మార్వాడీలు మన దేశంలోనే ఇతర రాష్ట్రాల వాళ్ళుఅని చర్చ సుమారు మన రాష్ట్రంలో మార్వాడీలుసుమారు 20 లక్షల మంది వారికి ఉన్నారనేది ఒక అంచనా మార్వాడి షాపులు డెవలప్ అయినాక మన రాష్ట్రంలో అంతకుముందు మన రాష్ట్రంలో ఉన్న వ్యాపారస్తులు ముస్లింలు, షావుకార్లు, వడ్రంగులు, కౌముసలి వాళ్లు, సాలీలు, కుమ్మరులు, కమ్మర్లు, మాదిగలు, సాకలి వాళ్లు, ఇతర కులవృత్తులు వాళ్లు అన్ని దెబ్బతిన్నవి. గ్రామాల నుంచి పట్నాల వారికి వీళ్ళ వృత్తులన్నీ దెబ్బతిన్నవి అనేది గుర్తుపెట్టుకోవాలి. వీళ్ళ వృత్తుల్లోకి మార్వాడీలు చొరబడ్డారు మార్వాడీలు ఒక తాటి చెట్టు ఎక్కరూ చికెన్, మటన్ కోట్లు పెట్టరు మిగతా వృత్తులు అన్నిట్లో మార్వాడీలే ఉన్నారనేది ప్రధానంగా గుర్తుపెట్టుకోవాలి. ఈరోజు మార్వాడీలు మనం రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగుల్ని కానీ ఎవరిని వాళ్ళ వృత్తుల్లోకి పెట్టుకోరు మెజార్టీగా వాళ్లకు మన తెలుగు వ్రాయటం చదవటం రాదు. తెలుగులో మాట్లాడరు మన సంస్కృతికి పూర్తి భిన్నంగా ఉంటారనేది ఉంటారు. ప్రస్తుతం జరుగుతున్న ఉద్యమం కేవలం మార్వాడీలపైన దోపిడీ వర్గాల పైన అనేది చర్చ జరగాల్సిన అవసరం అనేది సమాజం గుర్తించాల్సిన అవసరం ఉంది

## నిరంతర పోరాట వాది సీఐటీయు నేత నర్సింహారావు

### -ఘనంగా పదవీ విరమణ కార్యక్రమం

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణి(కారేపల్లి ఆగష్టు 30) సింగరేణి మండలంలోని స్టీల్ ప్లాంట్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్(సీఐటీయు) డోలమైట్ మైన్స్ ప్రధాన కార్యదర్శి గా కార్మిక సమస్యలపై గుంపెనపల్లి నర్సింహారావు నిరంతర పోరాటాలు నెరిపారని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు అన్నారు. శనివారం మాధారం టౌన్ షిఫ్లో నర్సింహారావు పదవీ విరమణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా గుంపెనపల్లి నర్సింహారావు%-%సరస్వతి దంపతులను సీపీఐ(ఎం), సీఐటీయు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా సీపీఐ(ఎం) నేత నాగేశ్వం



రావు మాట్లాడుతూ గుంపెనపల్లి నర్సింహారావు మైన్స్లో కార్మిక నేతగా పనిచేస్తూ ప్రజా సమస్యలపై సైతం పోరాడారన్నారు. ఆయనకు ఉద్యోగ విరమణ తప్ప ఉద్యమానికి విరమణ లేదన్నారు.భవిష్యత్తు ప్రభుత్వం రంగ సంస్థలను మోడీ ప్రైవేట్ పరం చేయకుండా చేపట్టబోయే ఆందోళన పోరాట కార్యక్రమంలో నరసింహారావు భాగస్వామ్యం కావాలని కోరారు.ఈకార్యక్రమంలో సీఐటీయు సింగరేణిమండల కన్వీనర్ నరేంద్ర, గుర్రం వెంకటేశ్వర్లు,నాయకులు వజ్జా రామారావు, తుమ్మోజు రామ్మూర్తి. పొట్లకాయల రమేష్, పాపిన్ని నాగేశ్వరరావు, తేజావత్ రాందాస్,ఏసు తదితరులు పాల్గొన్నారు.

## ఏదులాపురం మున్సిపాలిటీలో 46 కుటుంబాలకు సాయం

**ఏదులాపురం :సూర్య మేజర్ న్యూస్**
మున్సిపాలిటీ పరిధిలో జూలై 16 నుంచి ఆగస్టు 29 మధ్య మరణించిన 46 కుటుంబాలకు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆదేశాల మేరకు పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఒక్కో కుటుంబానికి రూ.10 వేల చొప్పున శనివారం ఆర్థిక సాయం అందజేశారు.జలగం నగర్, గుర్రాలపాడు, వెంకటగిరి, గుదిమళ్ళ, తెల్దారుపల్లి, మద్దులపల్లి, బారుగూడెం, ఏదులాపురం, రెడ్డిపల్లి, రాజీవ్ గృహకల్ప, టీఎన్జీవోస్ కాలనీ, ఇందిరమ్మకాలనీ, పెద్దతండా, నాయుడుపేట, ముత్తగూడెం ప్రాంతాల్లోని కుటుంబాలకు ఈ సహాయం చేరింది.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అలాగే మంత్రి పొంగులేటి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# పాలేరు నియోజకవర్గంలో ప్యాక్స్ కేంద్రాల ద్వారా నేరుగా రైతులకు యూరియా పంపిణీ

– అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

–పాలేరు నియోజకవర్గంలో పైలెట్ ప్రాజెక్టు క్రింద ప్యాక్స్ సెంటర్ లు, సబ్ సెంటర్ ల ద్వారా మాత్రమే యూరియా పంపిణీకి ఏర్పాట్లు

–పాలేరు నియోజకవర్గంలో ప్యాక్స్ ద్వారా యూరియా పంపిణీ పైలెట్ ప్రాజెక్టుపై సమీక్షించిన అదనపు కలెక్టర్





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ప్యాక్స్ కేంద్రాలు, ఉప కేంద్రాల ద్వారా నేరుగా రైతులకు యూరియా పంపిణీకి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్, పాలేరు నియోజకవర్గంలో ప్యాక్స్ ద్వారా యూరియా పంపిణీ పైలెట్ ప్రాజెక్టుపై సంబంధిత అధికారులతో శనివారం సాయంత్రం సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ రెవెన్యూ శాఖ మంత్రివర్యుల ఆదేశాల మేరకు పైలట్ ప్రాజెక్ట్ క్రింద పాలేరు నియోజకవర్గం పరిధిలో ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా మాత్రమే ఈ సీజన్ లో రైతులకు యూరియా పంపిణీ చేయాలని, ప్రైవేట్ డీలర్లకు కేటాయింపులు ఉండవని అదనపు కలెక్టర్ తెలిపారు. రాబోయే మంగళవారం నుంచి ప్యాక్స్ కేంద్రాలు, ప్యాక్స్ ఉప కేంద్రాల ద్వారా యూరియా పంపిణీ ప్రారంభించాలని అదనపు కలెక్టర్ అన్నారు. పాలేరు నియోజకవర్గం పరిధిలో ప్రతి 2500 ఎకరాల భూ విస్తీర్ణానికి ప్యాక్స్ ద్వారా రైతులకు యూరియా అందించడం జరుగుతుందని, పాలేరు నియోజకవర్గం పరిధిలో ఇప్పటికే వున్న ప్యాక్స్ కేంద్రాలకు అదనంగా 34 ఉప కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, వీటికి వ్యవసాయ విస్తరణ అధికారులను ఇంచార్జి లుగా నియమించామని అన్నారు. ఉప కేంద్రాల నిర్వహణకు అవసరమైన ఈ పాస్ యంత్రాలు, లైసెన్సులు త్వరగా అందేలా జిల్లా వ్యవసాయ అధికారి చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి సబ్ సెంటర్ కు అవసరం మేరకు యూరియా స్టాక్ ప్రత్యేక వాహనాల్లో చేరేలా మార్క్ ఫెడ్ మేనేజర్ చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి ప్యాక్స్ పరిధిలో కేటాయించిన రూట్ అధికారి స్టాక్ సంబంధిత సెంటర్ కు చేరేలా పర్యవేక్షించాలని అన్నారు. యూరియా విక్రయాల సమయంలో స్టాక్ రిజిస్టర్, సేల్ రిజిస్టర్ నిర్వహణ, ఈ పాస్ యంత్రాల వినియోగంపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. రైతుల ఆధార్ కార్డు, పట్టాదారు పాసు పుస్తకం పరిశీలించి యూరియా ఇవ్వాలని అదనపు కలెక్టర్ తెలిపారు. యూరియా బ్యాగ్ అమ్మిన తర్వాత వచ్చిన డబ్బును సంబంధిత ప్యాక్స్ సీఈఓ కు అందించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. పంచాయతీరాజ్ , రెవెన్యూ, వ్యవసాయ, ఇతర శాఖల నుంచి ఉప కేంద్రాల నిర్వహణ కు అవసరమైన సిబ్బందిని డిప్యూటేషన్ పై తీసుకున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. యూరియా పంపిణీ చేసే ప్యాక్స్ సెంటర్ ల వద్ద, యూరియా తరలింపు ప్రక్రియలో అవసరమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ అన్నారు. రైతులకు యూరియా పంపిణీ చేసేందుకు వీలుగా ఉప కేంద్రాలకు తాత్కాలిక ప్రాతిపదికన లైసెన్స్ లను జారీ చేశామని అన్నారు. సబ్ సెంటర్ కు వచ్చే యూరియా స్టాక్ వచ్చిన రోజే రైతులకు పంపిణీ చేయాల్సి ఉంటుందని అన్నారు. యూరియా స్టాక్ వచ్చిన రోజు సిబ్బంది మొత్తం అందుబాటులో ఉంటూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. యూరియా పంపిణీ అంశం ప్రభుత్వం చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, పాలేరు నియోజకవర్గం పరిధిలో యూరియా పంపిణీ అంశం ప్రత్యక్షంగా రెవెన్యూ శాఖ మంత్రివర్యులు, జిల్లా కలెక్టర్ లు పర్యవేక్షిస్తారని, ఎటువంటి అక్రమాలు, అవకతవకలకు పాల్పడిన కఠిన చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ హెచ్చరించారు. యూరియా పంపిణీ ఉపకేంద్రాల ఏర్పాటు పై రైతులకు సమాచారం అందించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. భారీ క్యూ లైన్ ల అవసరం లేకుండా ఏ సమయంలో వచ్చి ఎరువులు తీసుకోవాలో రైతులకు నిర్దిష్ట సమాచారం తెలియజేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య, పాలేరు నియోజక వర్గ ప్రత్యేక అధికారి రమేష్, అసిస్టెంట్ కో ఆపరేటివ్ రిజిస్ట్రార్ అన్వర్, కూసుమంచి ఏడిఏ ఎం. సతీష్, ఏ ఓ టెక్నికల్ ఎస్. పవన్ కుమార్, ఎంపిఈఓలు, ఎంపిడిఓలు, ఎంఏఓలు, డిటిలు, ఆర్ఐలు, ఎంపిఓలు., ఇరిగేషన్ ఏఈ లు, ఏఈఓ., విఏఓ., పంచాయతీ సెక్రటరీలు, సొసైటీ సీఈఓలు, సొసైటీ సిబ్బంది, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# హెచ్.ఎం. రుక్మాంగధరావు, స్కూల్ అసిస్టెంట్ మహమ్మద్ అక్బర్ ఖాన్ సేవలు అభినందనీయం..

## –విద్యా కుసుమాలను వికసింప చేసిన పంతులకు వందనాలు.

## –ఉద్యోగ విరమణతో విశ్రాంతంలో.. అవిశ్రాంతంగా సలహాలు, సూచనలు అందించాలి..



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**
అనేక మంది విద్యార్థులను ఉన్నత విద్యార్థులుగా తీర్చిదిద్ది విద్యావనంలో విద్యాకుసుమాలుగా వికసింప చేసిన ముల్కలపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రుక్మాంగధరావు, స్కూల్ అసిస్టెంట్ మహమ్మద్ అక్బర్ ఖాన్ సేవలు అభినందనీయమని రాజ్యాంగ పరిరక్షణ వేదిక జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ టిఎస్పిటిఎ రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ షౌకత్ అలీ అన్నారు.. శనివారం మహబూబాబాద్ జిల్లా ములకలపల్లి మండల కేంద్రంలో జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో జరిగిన ఉద్యోగ విరమణ మహోత్సవంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. నేటి బాలలే రేపటి పౌరులని, నేటి విద్యార్థులే.. రేపటి దేశ భవిష్యత్తుకు దిక్సూచిలుగా మారతారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. చదువుల పూదోటలో విద్యా కుసుమాలను వికసింప చేసిన పంతులకు వందనాలు అని పేర్కొన్నారు.. ఉద్యోగ విరమణతో విశ్రాంతంలో.. అవిశ్రాంతంగా వ్యవహతీస్తూ.. సలహాలు, తగు సూచనలు అందిస్తూ... పాఠశాల అభ్యున్నతికి పాటుపడాలని వారి ఆకాంక్షించారు.. ఈ కార్యక్రమంలో రాజ్యాంగ పరిరక్షణ వేదిక గౌరవ సలహాదారులు సయ్యద్ ఇస్మాయిల్, తిరుమలాయపాలెం మండల అధ్యక్షుడు సయ్యద్ సైదా, ఉపాధ్యాయులు మహ్మద్ మౌలానా, ఇఫ్తేఖార్ షరీఫ్, గౌసియా బేగం , కోయ రామయ్య, బి.బంగారి, ఎం మమత, నున్న మాధవరావు, జగన్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్షన్ల పై రాజకీయ నాయకులతో అవగాహన



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**
త్వరలో జరగబోవు స్థానిక ఎన్నికల పై వివిధ పార్టీల కు చెందిన రాజకీయ నాయకులకు శనివారం అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఎంపీడీవో రామ్ రెడ్డి ఉపేంద్రయ్య అధ్యక్షన జరిగిన ఈ అవగాహన కార్యక్రమంలో మండలంలోని 27 గ్రామ పంచాయతీలకు సంబంధించిన వార్డువైస్ ఓటర్ లిస్టులను ప్రదర్శించారు. అంతేకాకుండా పోలింగ్ స్టేషన్ వైస్ డ్రాఫ్లను వివరిస్తూ పలు సూచన చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్డే నారాయణరావు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాతా సుధాకర్ రావు సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కొప్పులు కృష్ణయ్య సిపిఐ పార్టీ కార్యదర్శి గడల భాస్కర్, స్వర్ణ రమేష్, బిజెపి అధ్యక్షులు కవిడ మురళీకృష్ణ పాల్గొన్నారు.

# వినాయక నామస్మరణతో ఎస్ఆర్ హెూమ్స్‌లో భక్తి తరంగాలు



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
బోనకల్ రోడ్డులోని ఎస్ఆర్ హెూమ్స్‌లో ప్రతిష్ఠించిన గణ పతి విగ్రహం వద్ద శనివారం నాలుగో రోజు ఉత్సవాలు ఆ ధ్యాత్మిక వాతావరణంలో ఘన ంగా జరిగాయి. గృహ సముదా యంలో నివసించే కుటుంబాలు సకల శ్రద్ధాభక్తులతో పాల్గొనగా, హారతుల జ్యోతులు, మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాలతో అక్కడి వాతావరణం మరింత పావనమైంది. భక్తి పారవశ్యం పెంపొందింది. ఈ వేడుకల్లో తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి – విజయ దంపతులు పాల్గొని వినాయకుని ఆశీస్సులు అందుకున్నారు.

# మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీలి



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు క్యాంప్ కార్యాలయం నందు నగరంలోని 16 వ డివిజన్ లబ్ధిదారులకు ఇందిరమ్మ గృహ పథకం కింద ఇళ్ల పట్టాలను నగర మేయర్ పూనుకులు నీరజ ఉపమేయర్ ఫాతిమా జోహార రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ యుగంధర్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ యుగంధర్ మాట్లాడుతూ, పేదలకు గృహ స్వప్నం సాకారం చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రతి అర్హుడికి ఇల్లు అందే వరకు పథకం కొనసాగుతుందని తెలిపారు. లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ కి మంత్రి కి. డాక్టర్ యుగంధర్ కి. మేయర్ కి. ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు ఏఎంసి చైర్మన్ హనుమంతరావు 16 డివిజన్ కార్పొరేటర్ మేడారపు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.